


# ట్రాన్స్ జెండర్లకు గౌరవాన్ని కల్పిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2 లో..


నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 09, జులై 2024 16 పేజీలు





2 లో..

## గ్రామ పంచాయతీల నిర్వహణకు పైసలు కరువు

**సకాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదల కాని గ్రాంట్లు**

**ట్రాక్టర్ల ఇన్‌స్టాల్‌మెంట్ బకాయిలు చెల్లింపులు లేవు**

**చాలా జీపీల్లో సిబ్బందికి జీతాలివ్వలేని దుస్థితి**

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ద్వారా రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో గ్రామ పంచాయితీలలో కనీస సౌకర్యాల కల్పనకు నిధుల కొరత లేమి స్పష్టంగా కనబడుతుంది ఎస్ఎఫ్‌సి నిధులు ప్రభుత్వం ప్రతీలేని సర్దుబాటు చేసేది. అయితే గతేడాది ఫిబ్రవరిలో విడుదల కాగా, ఇప్పటి వరకు నయా పైసా రాలేదు, చివరగా 25 జనవరి 2024 రోజు వరకు రూ. 5,69,39,642 కోట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నల్లగొండ జిల్లాకు గ్రాంట్లు ద్వారా జిపిలకు సమకూరాయి. ఓ వైపు గ్రామ పంచాయితీలలో చిల్లిగవ్వ లేదు




2లో...

## అభిప్రాయ సేకరణలో అధిక ఓట్లు

**-పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు**
**-ప్రారంభమైన వానాకాలం వ్యవసాయ పనులు**
**-ముగిసిన అభిప్రాయ సేకరణ**
**-ప్రభుత్వానికి పంపిన నివేదికలు**

ప్రభాతవార్త, సూర్యాపేట: రైతుల సంక్షేమ కోసం, వరి సాగుకు పెట్టుబడి సాయం అందించేందుకు గాను గత ప్రభుత్వము రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా సన్న, చిన్న కారు రైతులు పంటల సాగుకు పెట్టుబడి పెట్టాలంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గత ప్రభ్తువము ముందుగా ఎకరానికి రూ.4వేలు అందించింది. ఆ తర్వాత ఎకరానికి రూ.5వేలు ఇవ్వాలని నిర్ణయించింది. 2018 మే 10న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రతి సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్‌లలో వరి సాగు గాను పెట్టుబడి సాయం కింద పైకము రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. ఎలాంటి పరిమితులు లేకుండా ఎన్ని ఎకరాలు ఉన్నా వారందికీ ఎకరానికి రూ.5వేలు చొప్పున జమచేస్తూ వచ్చింది. ఈ సందర్భంలో పలు విమర్శలు కూడా వచ్చాయి. భూస్వాములకు సైతం రైతుబంధు వర్తింపజేయడం సరైనది కాదని విమర్శలు వెళ్ళు వెత్తాయి. అయినప్పటికీ విమర్శలను సైతం లెక్కచేయకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు పథకానికి రైతు భరోసా పేరును నామకరణం చేసింది.




2 లో..

## అద్దె భవనాల్లో.. ఇంకెన్నాళ్లు..

**-బిక్కుబిక్కుమని కాలం వెళ్ళదీస్తున్న విద్యార్థులు పట్టించుకోని అధికార యంత్రాంగం**

**భువనగిరి, ప్రభాతవార్త : ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే మహోన్నత లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదు. దశాబ్ధాల తరబడి నుంచి అనేక సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక వసతి గృహాలు, ఇరుకు గదులు, అద్దె భవనాలతో పాటు అరకొర అసౌకర్యాల నడుమ విద్యార్థులు కాలం వెళ్ళదీస్తున్న సంఘటనలు ఉన్నాయి.**

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోదన అందించడానికి మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ కమిటీల పేరుతో మౌళిక సదుపాయాల కోసం కోట్లాది రూపాయలను కేటాయిస్తుంది. కాగా ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసి కింది గ్రామాల్లోకి వెళ్ళలేని విద్యార్థులకు వసతి



## కొత్త న్యాయ చట్టాలు పటిష్టంగా అమలు

-చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం
-జులై 1వ తేదీ నుండి అమలు
-వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు

వివరాలు 16 లో..

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



2 లో..

## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

**-ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి**
**-సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టండి**
**-ప్రత్యేక అధికారులు హాస్టల్స్‌ను ఆకస్మికంగా పరిశీలించాలి**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రభాతవార్త, సూర్యాపేట: వనమహోత్సవానికి శాఖలవారిగా ఇచ్చిన లక్షణాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శాఖలవారిగా వనమహోత్సవంలో భాగంగా

## గ్రామ పంచాయతీల నిర్వహణకు పైసలు కరువు

(మొదటి పేజీ తరువాయి..)

మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సకాలంలో గ్రాంట్లు విడుదల కావడం లేదు. దీంతో చాలా జీపిలల్లో గ్రామ పంచాయితీ సిబ్బందికి జీతాలివ్వలేని పరిస్థితి నెలకొంది. ప్రత్యేకాధికారులు చుట్టపు చూపు లెక్క పంచాయితీల బాధ్యతలు నెరవేరుస్తూ జీపీలను పట్టించుకోకపోవడంతో కార్యదర్శులే సొంత డబ్బులతో అత్యవసర పనులు చేయిస్తున్నారు. పంచాయితీలో నిధులు లేక పాలన అస్తవ్యస్తంగా మారింది. డబ్బుల్లేక చాలా గ్రామాల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేకపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్లు రాకపోవడం సమస్యగా మారింది. కొన్ని పంచాయితీలకు మాత్రమే ఆదాయం ఉంటుంది. అటాంటి చోట పెద్దగా ఇబ్బంది లేదు. కానీ మిగతా పంచాయితీల పరిస్థితి దయనీయంగా తయారైంది. విద్యుత్ దీపాల నిర్వహణ, బిల్లుల చెల్లింపులు, తాగునీటి పథకాల నిర్వహణ, మోటార్ల మరమ్మతులు... ఇలా ప్రతీ పనికి డబ్బులు అవసరం కానీ మెజారిటీ పంచాయితీల్లో డబ్బులు లేకపోవడం సమస్యగా మారింది. దీంతో కార్యదర్శులు అప్పులు చేయాల్సి వస్తోంది. వర్షాకాలం సీజన్ మంఒదలైంది. ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి వ్యాధులు ప్రబలే పరిస్థితి ఉంది. సానిటేషన్ పనులు చేయడానికి డబ్బులు లేక కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో 844 గ్రామ పంచాయితీలు ఉండగా, దాదాపు 80 శాతం అంటే ఆరువందల పైచిలుకు పంచాయితీల్లో చిల్లి గవ్వ కూడాలేదని తెలుస్తోంది. పెద్ద పంచాయితీలు, వ్యాపార కేంద్రాలుగా ఉన్న గ్రామాల్లో ఆదాయ వనరులకు కొంత కదువలేదు కానీ మిగతా అన్ని పంచాయితీల్లో డబ్బులు లేక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి.

**జీపీలలోని ఖజానా ఖాళీ....**

గ్రామ పంచాయితీల ఖజానా ఎప్పుడో ఖాళీ అయింది. పాలక వర్గాల పదవీ కాలం ముగియక ముందే పంచాయితీ సర్పంచులు తమకు రావాల్సిన బిల్లులకు సంబంధించిన బిల్లులు రావలసి ఉంది. సాధారణంగా మార్చి ఆఖరు వరకు పంచాయితీల్లో పన్నులు బకాయిలు తో పాటు రెగ్యులర్‌పన్నులు వసూలు చేస్తారు. అయితే పాలక వర్గాల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ముందుగానే చాలా చోట్ల పన్నులు వసూలు చేశారు. వచ్చిన డబ్బులను పంచాయితీ అవసరాలకు వెచ్చించారు. కొందరు తాము సమకూర్చిన సామాగ్రికి బిల్లులు పెట్టి డబ్బులు తీసుకున్నారు. దీంతో పంచాయితీ ఖజానాలు ఖాళీ అయ్యాయి. జీపీలకు ప్రత్యేకాధి కారులను నియమించినా వారు చుట్టపు చూపులా వచ్చి వెళ్తున్నారు. బాధ్యత అంతా పంచాయితీ కార్యదర్శులే మోయాల్సి వస్తోంది. విద్యుత్ దీపాల నిర్వహణ, బోరు మోటార్ల మరమ్మతులు, ఇంకా ఏ అవసరం ఉన్నా కార్యదర్శులు సర్దుబాటు చేస్తున్నారు. అయితే ఎక్కువ మొత్తం లో డబ్బులు అవసరం ఉన్నపుడు వారు కూడా చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. పంచాయితీలకు ఇచ్చిన ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్ల ఇన్‌స్టాల్ మెంట్లు చాలా చోట్ల నిధుల సమస్యతో పెండింగులో ఉంటున్నాయి. పెద్దపెద్ద పంచాయితీల్లో సర్దుబాటు చేస్తున్నారు. సగానికిపైగా పంచాయితీల్లో నిధుల సమస్యతో ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించకపోతున్నారు.

**- సిబ్బంది జీతాలకు డబ్బులు లేక ఐదులు నెలలకు పైనే -**

డబ్బులు నిల్వ ఉన్న కొన్ని మేజనర్ పంచాయితీల్లో మాత్రమే సిబ్బందికి నెలనెలా జీతాలు అందుతుండగా, ఎక్కువ గ్రామ పంచాయితీల్లో సిబ్బందికి నాలుగు, ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. వాటర్ మెన్, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో పని చేయలేమని వారు మొండికేస్తున్నారు. కొందరు కార్యదర్శులు జేబు నుంచి డబ్బులు ఎన్నో కన్ని సర్దుబాటు చేసి పనిచేయిస్తున్నారు. చిన్న గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారింది. కనీసం పాడైన బల్బులు స్థానంలో కొత్తవి పెట్టలేకపోతున్నారు. వర్షాకాలం సీజన్ ఆరంభమైంది. మురికి పేరుకుపోయి రోగాలు ప్రబలుతున్నాయి. డబ్బులు లేకపోవడంతో సౌలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులను ఏ మేరకు మంజూరు చేస్తారో వేచి చూడాల్సిందే.

## అద్దె భవనాల్లోనే ఇంకెన్నాళ్ళు ...!

(మొదటి పేజీ తరువాయి..)

గృహాన్ని ఏర్పాటు చేస్తూ విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వం అద్దె భవనాల్లో కొనసాగే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదు. నిలువ నీడ లేని నిరుపేద విద్యార్థులు కనీసం వసతులు లేని వసతి గృహాల్లో విద్యాబోధన చేయాల్సిన దుస్థితి నెలకొన్న అటువైపు అధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 84 గురుకులాల్లో, 140 కస్తూరిబా, మోడల్ స్కూల్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాల కింద 200ల హాస్టల్స్ కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా ... విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వసతి పొందడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా నేతలు మారుతున్నా .. వసతి గృహాల దశ మాత్రం తీరక పోతుండడంతో అద్దె భవనాల్లోనే హాస్టల్స్ కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 16 వసతి గృహాలు కొనసాగుతుండగా ... అందులో ఐదు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. భువనగిరి మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. బీబీ నగర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలుర, బీసీ బాలికల వసతి కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాల్లోనే విద్యార్థులు కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. రామన్నపేట మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహాలు సైతం అద్దె భవనాల్లోనే నిర్వహకులు నెట్టుకురావాల్సిన దుస్థితి నెలకొంది. రామన్నపేట నియోజకవర్గం నుంచి ఎంతో మంది ఉద్దండ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ కనీసం పేద విద్యార్థులు విద్యాభ్యాసం చేసే వసతి గృహాలపై పక్కా భవనాలు నిర్మించకపోవడం గమనార్హం. పోస్టుమెట్రిక్ కళాశాల వసతి గృహాలు 5 ఉండగా, అందులో 4 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మోటకొండూర్ మండల కేంద్రంలో బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సైతం అద్దె భవనాల్లోనే కొనసాగుతుంది. ఐదేండ్లకు ఒకసారి నేతలు ఇలా వస్తూ ,అలా పోతున్నారే తప్ప అద్దె భవనాల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదు. ప్రభుత్వం ఇటీవల నియోజకవర్గం కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా మరో గురుకుల పాఠశాల రూపకల్పన చేస్తుంది. దీంతో అయినా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అరకొర అసౌకర్యాల నడుమ బస చేస్తున్న బడుగుల విద్యార్థులకు బండెడు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని దశాబ్దాల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులను ఏ మేరకు మంజూరు చేస్తారో వేచి చూడాల్సిందే.

## అభిప్రాయ సేకరణలో ఐదెకరాలకే అధిక ఓట్లు

(మొదటి పేజీ తరువాయి..)

యాసంగి సీజన్‌లకు కలిపి ఎకరానికి రూ.15వేలు రైతులకు పెట్టుబడి సాయం కింద అందజేయాలని నిర్ణయించింది. ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుండడంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేలో భాగంగా అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సన్న చిన్న కారు రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి నిర్ణయంతో ఉంది. మొదటి నుంచి కూడా సన్న చిన్న కార్ రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వం భావించింది. పెద్ద మొత్తంలో ఎకరాలు ఉన్నవారికి పథకాన్ని వర్తింపజేస్తే పథకం అబాసు పాలు అవుతుందని, ఈ క్రమంలో కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టి అమలు చేయాలని ఉద్దేశంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జూన్ 29న ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పిఏసీఎస్‌లలో అభిప్రాయ సేకరణ ప్రారంభించారు. జూలై 4 వరకు అన్ని సహకార సంఘాల్లో అభిప్రాయ సేకరణను పూర్తి చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు అభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లాలో 43, సూర్యాపేట జిల్లాలో 47, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉన్నాయి. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఎక్కువ శాతం మంది రైతులు ఐదు ఎకరాలు ఉన్న వారికి మాత్రమే రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. ఆ తర్వాత పది ఎకరాలలోపు ఉన్నవారికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని తక్కువ సంఖ్యలో సూచించారు. అధికారులు మాత్రం మెజార్టీ రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదిక పంపారు. నివేదికలను ప్రభుత్వము పరిశీలించిన మీదట జారీ చేసే ఆదేశాల మేరకు రైతు భరోసా పథకాన్ని ఎన్ని ఎకరాలలోపు ఉన్నవారికి వర్తింపజేయాలో నిర్ణయించనున్నారు. 2024-25 వానాకాలం సీజన్ గాను ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు ఎకరానికి 7500 చొప్పున రెండు సీజన్‌లకు రూ.15వేలు వర్తింపజేసేందుకు ప్రభుత్వము నిర్ణయించి అవకాశాలు ఉన్నాయని పలు రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వము ఏమి చేయనుందో కొద్దిరోజులు వేచి చూడక తప్పదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 111 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలలో నిర్వహించడం అభిప్రాయ సేకరణలో సుమారు 9వేల మంది రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను ప్రకటించినట్లు అధికారులు పేర్కొన్నారు. సాగులో ఉన్న ఐదు ఎకరాల్లోపు వ్యవసాయ భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింపజేయాలని రైతులు పేర్కొన్నారు. కొండలు, హిల్స్‌కు పట్టాలు ఉన్నప్పటికీ పెట్టుబడి సాయం నిలిపివేయాలని పలువురు రైతులు సూచించారు. దీంతో అధికారులు ఆలోచనలో పడ్డారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగస్తులకు కూడా వ్యవసాయ భూములు ఉండటంతో రైతు భరోసా వర్తింపజేయుటము సరైంది కాదని స్పష్టం చేశారు. వ్యవసాయేతర భూములకు కూడా పెట్టుబడి సాయం అందించవద్దన్నారు. ముఖ్యంగా ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగులు నెలవారీగా పెద్ద మొత్తంలో వేతనాలు తీసుకుంటున్న నేపథ్యంలో వారికున్న వ్యవసాయ భూములకు రైతు భరోసా వర్తింప చేయడం ఎంత మేరకు సమంజసం కాదని అభిప్రాయ సేకరణలో రైతులు కుండలు బద్దలు కొట్టి చెప్పారు. దీంతో ప్రభుత్వం కూడా అన్ని కోణాల నుంచి ఆలోచన చేస్తుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలోని సహకార సంఘాల అధికారులు అభిప్రాయ సేకరణకు సంబంధించి నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి విన్నవించారు. ఇక ప్రభుత్వ నిర్ణయమే తరువాయి.

ఇలా ఉండగా వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా పెట్టుబడి సాయం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సమయం మించిన తర్వాత పెట్టుబడి సాయం అందించి కూడా ఉపయోగ ఉండదంటున్నారు. ముఖ్యంగా సన్న చిన్న కార్ రైతులు ఎదురుచూస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రైతు భరోసాను సమర్థవంతంగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వర్షాలు పడుచున్నందున జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ, వైద్య అనుబంధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉంచొద్దని, సమస్యలు ఉంటే దానికి గల కారణాలను అర్జీదారులకు తెలపాలని సూచించారు. వసతి గృహాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వేరు వారానికి రెండుసార్లు హాస్టల్‌ను విద్యార్థుల యొక్క బోధన సదుపాయాలను, అసభ్యతపై స్పెషల్ క్లాసులను పరిశీలన చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 59 దరఖాస్తులు, డిఆర్డీఓ 8, మెడికల్ 5 మొత్తం దరఖాస్తులు 98 అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సిఈఓ అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, సీపీఓ కిషన్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు గౌరవాన్ని కల్పిస్తాం

**మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి**

**చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్లపై వివక్షను తొలగించి తగిన గౌరవాన్ని కల్పించడంతో పాటు మాలో ఒకరిగా చూసుకుంటామని రాష్ట్ర రోడ్లు,భవనాల మరియు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా యుక్త వయసు బాలికల చైతన్య కార్యక్రమం, ట్రాన్స్‌జెండర్స్ స్వయం ఉపాధి కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ట్రాన్స్ జెండర్ల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన మరమ్మత్తులకు గాను రూ. 50కోట్లు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పూర్వపు కలెక్టర్ ఆర్అండ్‌బి సెక్రటరీ దాసరి హరిచందన ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం వారికి శిక్షణ కార్యక్రమాలు ఇచ్చి వారి కాళ్ళపై వారు నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఎస్వీ రెడ్డి సహకారంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై సుమారు రూ. 30లక్షల వ్యయంతో హోటల్ నిర్మాణం చేసి ఆ హోటల్‌లో ట్రాన్స్‌జెండర్లు పనిచేసేందుకు అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి నల్లగొండ జిల్లాలో శిక్షణ పొందిన ట్రాన్స్‌జెండర్స్‌కు గుడ్ యూనివర్సి ఎన్‌జీవో సంస్థ సమక్షంలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మంత్రి కోమటిరెడ్డి రూ. 2లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధిలో భాగంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ఇస్తామన్నారు. ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు వారి హక్కుల పట్ల విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ట్రాన్స్ జెండర్ల సంక్షేమంలోభాగంగా ఢిల్లీలో సైతం తన వంతు కృషిచేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 179 మంది ట్రాన్స్‌జెండర్లు ఉండగా వారిలో 110 మందికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషమన్నారు. వారికి ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకు లీకేజి ద్వారా రుణాలుఇచ్చి ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిశు సంరక్షణ అందరి బాధ్యతని, ప్రత్యేకించి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఐటీఐల స్వయం ఉపాధి రంగంలో శిక్షణ పొందిన 110 ట్రాన్స్‌జెండర్లకు శిక్షణ సర్టిఫికేట్స్‌తో పాటు ప్రభుత్వం ద్వారా 100శాతం సబ్సిడీతో రూ. 50వేలు ఋణాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి సక్కుబాయి, డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, ఎస్‌పిజి రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ కృష్ణ, ఎంపిడీవో జయలక్ష్మి, మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహా, సిడిపిఓ కవిత, వైద్యాధికారి ఉబ్బు నర్సింహా, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం,

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, దుబ్బపద్మకుమారస్వామి, దేశబోయిన మల్లమ్మ, దోర్నాల

రామచంద్రం, బండ గిరిజ అంజయ్య, అంతటి నర్సింహాగౌడ్, చెరుకు స్వామి, బండ కృష్ణయ్య, అంజిరెడ్డి, బండ లింగస్వామి, బొడిగె బాలరాజు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితులను పట్టుకున్న పోలీసులు

### –రెండు కేజీల 250 గ్రాముల గంజాయి స్వాధీనం

**కోదాడ ప్రభాతవార్త:**

గంజాయి తాగుడికి బానిసై తాగడంతో పాటు విక్రయిస్తున్న ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకోనగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పట్టణ సీఐ రాము తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం జింజూరీ సింహాద్రి(సందీప్), ఓబులోజు అరవింద్, పరారీలో ఉన్న సుజిత్, ఏసుబాబులకు గంజాయి తాగడంతో పాటు అమ్మడం అలవాటు న్నది. వీరు నలుగురు కలిసి ఒడిస్సా రాష్ట్రం పుస్పలంక వెళ్ళగా కొద్ది దూరంలో జింజూరీ సింహాద్రి, ఓబులోజు అరవింద్‌ను ఉంచి సుజిత్, ఏసుబాబు కలిసి వెళ్లి 5 కిలోల గంజాయిని కొనుగోలు చేసారు. 2 కేజీల 500 గ్రాముల గంజాయిని సింహాద్రి, అరవింద్‌కు ఇచ్చి మిగతా 2 కేజీల 500 గ్రాముల గంజాయిని సుజిత్, ఏసుబాబు తీసుకొని వెళ్ళారు. సింహాద్రి, అరవింద్ కలిసి అందులో కొంత గంజాయి సేవించి మిగతా గంజాయిని ఎక్కువ రేటుకు అమ్మడానికి కోదాడ వచ్చి జాతీయ రహదారి వెంట గల గోల్డెన్ సిటీ వెంచర్ నందు సింకోజు అఖిల్, గంగా మొసెన్, జిల్లెల రాంబాబు, శ్రీనాధ్, తాళ్ళూరి సంజయ్‌లకు విక్రయిస్తుండగా ముందస్తు సమాచారంతో పోలీసులు ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 2 కేజీల 250



గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ.10వేల వరకు ఉంటుంది. ఏడుగురు నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీను, కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, సతీష్, యాకూబ్, బుడిగ నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రమాదశాత్తు భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి

**బీబీనగర్, జూలై 8 ప్రభాతవార్త**

జుప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా అద్దంకి మండలం దేనుకొండ గ్రామానికి చెందిన గుంజి వెంకటేశం(28) మండలంలోని గూడూరు గ్రామంలో నివాసం ఉంటూ బీబీనగర్ పట్టణంలో మేస్త్రీ పని చేస్తూ ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి



అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని భార్య నాగమల్లేశ్వరీ తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతునికి ఒక పాప, బాబు ఉనా న్రు. కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# రైతుల పక్షపాతి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి

### : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**బీబీనగర్, జూలై 8 ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల పక్షపాతి అని, మహానేత ఆశయ సాధన కోసం పాటుపడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మాజీ సిఎం వైఎస్ఆర్ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గూడూరు టోల్‌ప్లాజా వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఆనకే తక్కిందక్కిందన్నారు. పేదవాడు ఉచితంగా వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ పథకంను తీసుకువచ్చాడని, పేదలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయంబర్స్ మెంట్స్ ను అమలు చేశాడన్నారు. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవేశపెట్టి రైతుల పక్షపాతిగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగల్‌రెడ్డి, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, గూడూరు నిఖిల్‌రెడ్డి, పంజాల వెంటకేశంగౌడ్, దండెం ప్రభాకర్, వనం శ్రీశైలం, సుర్కంటి సత్తిరెడ్డి, బెండ ప్రవీణ్, ఉప్పలయ్య, దూడల మధు, బింగి శ్రీనివాస్ తదితరులున్నారు. అదే విధంగా కొండమడుగులో నిర్వహించిన వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి.అఫ్రోజ్ అలీ, నాయకులు రంగ గోపాల్, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, దేశం ముత్యాలు, అరిగె వెంకటేశం, ఆరుమూళ్ల జహంగీర్, పెంటబోయిన రాము, మంద మాధవులు తదితరులున్నారు.

## శ్వేతా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐడి కార్డుల పంపిణీ

**చౌటుప్పల్, జూలై 8 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బిసి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్వేతా హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజి శ్వేతా జ్ఞాపకార్థం ఫౌండేషన్ అధ్యక్షులు గంజి రాఘవ సమకూర్చిన ఐడి కార్డులను విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు హర్షవర్ధన్‌రెడ్డి, అన్నపూర్ణ తదితరులున్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జూలై 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలో సోమవారం దివంగత సిఎం వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో బ్లాక్, మండల కాంగ్రెస్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, ఎం.ఎ.ఖయ్యూం, నల్ల నర్సింమా, పందుల రాజేష్, చెరుకు లింగస్వామి, దొనకొండ కృష్ణ, ఊదరి సురేష్, భద్రం, యాదయ్య, రఫిక్ సోని, నాగేష్, వెంకటేశం, మహేష్ తదితరులున్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

**చౌటుప్పల్, జూలై 8 ప్రభాతవార్త**




చౌటుప్పల్ మండలంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిరా ్బవ దినోత్సవ వేడుకలను, మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి జెండా ఆవిష్కరణ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల పోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ దేవేందర్, బోయ రాము, ఊదరి శ్రీకాంత్, ఊదరి శ్యామ్‌సుందర్, బోదుల నరేష్, బోయ వెంకటేశం, చేకూరి బాబు, బోయ సంపత్, బోయ అరవింద్, తూర్పుంటి వంశీ, బర ౖం పవన్, బోయ జోసెఫ్ తదితరులున్నారు.

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో ఆషాడ మాసంలో విశేషమైన నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం 3వ రోజు దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించి మాట్లాడారు. సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు ఎకుకవగా ఉత్తర భారత దేశంలో, ముఖ్యంగా తాంత్రికులు నిర్వహింస్తుంటారు అని తెలిపారు. అనంతరం మహిళలు మంగళ హారుతుల పట్టి అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, యమా వెంకటేశ్వర్లు, బ్రహ్మండ పల్లి శివ ప్రసాద్, భక్తులు నూక భవాని, శివ పార్వతి, మంగ, రజనీ, విజయ లక్ష్మి, సూర్యాకల, ధనలక్ష్మి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్వోలను తిరిగి రెవెన్యూలోకి తీసుకోవాలి

కోదాడ ప్రభాతవార్త:

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ విభాగంలోని వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసి వీఆర్వోలను వివిధ విభాగాలలో నియమించడం జరిగిందని, తమను తిరిగి వీఆర్వోలుగా రెవెన్యూ విభాగంలోకి తీసుకోవాలని సోమవారం స్థానిక వీఆర్వో సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రానఅసన అందించారు. ఈ సందర్భంగా పలువురు వీఆర్వోలు మాట్లాడుతూ.. తమ వ్యవస్థను రద్దుచేసి ఇతర విభాగాలకు పంపించడంతో తాము తమ సర్వీస్ కాలాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ తమకు అధికారంలోకి వచ్చినంతనే తిరిగి వీఆర్వోలుగా నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం హామీని నిలబెట్టుకొని తమను తిరిగి రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో స్టేట్ కన్వీనర్ ఎస్.కె.మౌలానా, జానీ పాషా, హుస్సేన్, ముస్తఫా, మంద వెంకటేశ్వర్లు, నాగార్జున, కిరణ్ కుమార్,నాగేశ్వరరావు, రామారావు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.






# విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై త్వరలో కార్యాచరణ

కోదాడ ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం పట్టణం లోని పెన్షనర్స్ భవనంలో ఆ సంఘ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఎనిమిది నెలలు గడుస్తున్నా తమ న్యాయమైన సమస్యలు అయినటువంటి పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, పిఆర్సి అమలు, హెల్త్ కార్డు వంటి సమస్యలను ప్రభుత్వం నేటి వరకు పరిష్కరించలేదని రాష్ట్ర కార్యవర్గం తీర్మానం మేరకు ఈనెల 11 నుండి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వై.లక్ష్మీనరసయ్య, అమృత రెడ్డి, బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య, విద్యాసాగర్, భ్రమరాంబ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

కోదాడ ప్రభాతవార్త:



భద్రాచలంలో న్యాయవాదిని పోలీసు స్టేషన్‌లో కొట్టి చేతులకు బేడీలతో కోర్టులో హాజరు పరచడాన్ని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ.. న్యాయవాదుల పట్ల పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మేకల వెంకటరావు, హనుమంతరావు, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, రంజాన్ పాషా, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉదారు శ్రీను, ముల్క వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించాలి

నడిగూడెం,జూలై08, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. లెక్చరర్లు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం.సోమయ్య మాట్లాడుతూ .. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటాలని గ్రామాలను దత్తత తీసుకుని నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ ప్రోగ్రాం అధికారులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నడిగూడెం,జూలై08, ప్రభాతవార్త :



మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో సోమవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలను బానిసలు కావద్దని అన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల క్రయవిక్రయాలు జరిగితే వెంటనే సమాచారం అందజేయాలని అన్నారు. సైబర్ క్రైంలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైం ద్వారా నష్టపోతే 1930కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ షరీఫ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు ఘననివాళి

అనంతగిరి ప్రభాతవార్త:



దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మండలంలోని వాయిల సింగవరం గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, చుండూరు మురళి, ఆకారం ముత్తయ్య, కంటూ వెంకటి, నాగరాజు తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

-వేనేపల్లి వీరబాబు



**మునగాల ప్రభాతవార్త:** మండలంలో తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు డాక్టర్ వైఎస్ ఆర్ సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వట్యావుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, తాడ్వాయి సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి

నడిగూడెం,జూలై08, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం నడిగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత కరెంటు, తదితర సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అమలు చేసారని అన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, నాయకులు పల్లపు శ్రీనివాస్, నర్సి రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రూ.20వేలు విరాళం

నడిగూడెం,జూలై08, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవస్థాన కళ్యాణ మండప నిర్మాణానికి గాను దాతలు ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన రాంపల్లి వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు రూ.రూ.20,116లు విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, వెంకటేశ్వర్లు, దయాకర్ తెలిపారు.



## కోటిన్నరతో ఉడాయించిన వడ్డీ వ్యాపారీ

### మంత్రి కోమటిరెడ్డికి మొరపెట్టుకున్న బాధితులు ఎస్పీతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలన్ని మంత్రి

*నల్లగొండ అర్బన్, జూలై 8, ప్రభాతవార్త :*

వడ్డీ ఆశ చూపించి కూలీలు దాచుకున్న డబ్బులతో ఉడాయించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ వేములపల్లికి చెందిన బాధితులు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆశ్రయించారు. మిర్యాలగూడలో నివాసం ఉండే దాచేపల్లి గోవర్ధన్ అనే వ్యక్తి మాడుగులపల్లి మండలానికి చెందిన 150 మంది దగ్గర మొత్తం రూ. 1 కోటి 50 లక్షలు తీసుకున్నాడు తీసుకున్న ఈ డబ్బులను తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులంతా సోమవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని క్యాంపు కార్యాలయం సమీపంలో కలిసి తమ



గోడును చెప్పుకున్నారు. వడ్డీ వ్యాపారి నుంచి తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే స్పందించి జిల్లా ఎస్పీ మిర్యాలగూడ డిఎస్పితో ఫోన్లో మాట్లాడారు. డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న దాచేపల్లి గోవర్ధన్‌ను వెంటనే అరెస్టు చేసి అతనికిఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్నారు.




## నల్లగొండ వన్‌టౌన్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, జులై 8, ప్రభాత వార్త :*



నల్లగొండ పట్టణ వన్ టౌన్ సీఐగా ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సత్యనారాయణ సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆ స్థానంలో రాజశేఖర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన నల్లగొండ టూ టౌన్ ఎస్ఐగా పనిచేస్తూ సీఐ పదోన్నతిపై హైదరాబాద్ ఇంటలిజెన్స్ బదిలీ అయ్యారు. బదిలీపై సంగారెడ్డికి వెళ్తున్న సీఐ సత్యనారాయణను పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వాటిపై ఉపేక్షించేది లేదని డ్రగ్స్ అలవాటు ఉన్నవారిపై నిఘా ఎల్లవేళలా ఉంటుదన్నారు. సస్యశ్యామలమైన నల్లగొండ పట్టణంలో రౌడి ఎమెంట్స్ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై ఉక్కుపాదం మోపుతామని ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన డయల్ 100 సమాచారం ఇవ్వాలని

# విధుల పట్ల అలసత్వం వహిస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా

### మున్సిపాలిటీ, మార్కెట్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ.. ఉద్యోగుల గైర్హాజర్‌పై మండిపడిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త*

అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యా లయాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించారు. ఉద్యోగుల గైర్హాజర్‌పై మండిపడ్డారు.బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టి ప్రతి ఒక్కరు హాజరు క్లియర్‌గా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌ను కోరారు. మున్సిపాలిటీ ఉద్యోగులు యూనిఫామ్ తప్పక పాటించాలని, వివిధ సమస్యలపై వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డ్ కార్యాలయాన్ని తనిఖీ చేయగా ఉద్యోగులు ఎవరు అక్కడ లేకపోవడంతో ఖంగుతిన్న ఎమ్మెల్యే మార్కెట్ సెక్రటరికి ఫోన్ చేసి సీరియస్‌గా హెచ్చరించారు. మార్కెట్‌యార్డులో పనిచేసే ఉద్యోగుల లిస్ట్, హాజరు రిజిస్టర్, మార్కెట్‌యార్డ్ పూర్తి వివరాలు తీసుకొని వెంటనే క్యాంపు కార్యాలయానికి రావాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తన నియోజకవర్గంలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి బదిలీచేయిస్తానంటూ హెచ్చరించారు. పని చేతకాని వారు తమకు అక్కర్లేదని, ప్రజాధనం జీతంగా తీసు కుంటున్నందుకు ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు. ఆగస్టు 15నాటికి మిర్యాలగూడ పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలన్నీ తీర్చి, స్వచ్ఛ మిర్యాలగూడ సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కూడా ఉద్యోగుల తీరు మారాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## తహసిల్దార్‌కు వినతి

*మునగాల ప్రభాతవార్త:*

మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో ఊర చెరువు హద్దులు పెట్టి, ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని కొక్కిరేణి గ్రామస్తులు తహసిల్దార్ ఆంజనేయులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ.. చెరువు కింద పైన 100ల ఎకరాలు సాగులో ఉన్నాయన్నారు. వర్షాలు లేక భూగర్భ జలాలు అట్టడికి పోయాయని, అదే



చెరువులో నీళ్లు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరిగి గ్రామ మంచినీటికి, రైతులకు ఉపయోగపడతాయని అట్టి చెరువుని కాపాడాలని చెప్పి ప్రజావాణి సందర్భంగా మునగాల తహసిల్దార్ కోరినట్లు చెప్పారు. ఈ వినతిపత్రం వచ్చిన వారిలో సీపీఎం నాయకులు సైదులు, ముత్యాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వందకు వంద,వెయ్యికి వెయ్యి ,లక్షకు లక్ష డబుల్ దమాకా

...చింతపల్లి మండలంలో మనీషా ఎంటర్‌ప్రైజెస్ పేరుతో దుకాణం
...రూ.100తో ప్రారంభించి ,నమ్మించారు.
...ఆపై ఏజెంట్లను పెట్టుకుని ఇతర జిల్లాలకు విస్తరించాడు
..రూ. 50కోట్లు కొల్లగొట్టి బోర్డు తిప్పేశారు
..బాధితులు నిలదీయడంతో డామిట్ కథ అడ్డం తిరిగింది
..తట్టుకోలేక పోలీసులను ఆశ్రయించిన సదరు వ్యక్తి
..బాధితుల్లో ప్రభుత్వ ఉద్యోగులకూడా ఉన్నట్లు సమాచారం

*చింతపల్లి,8జులై,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ఓ ఘరానా మోసగాడు డబుల్ ధమాకా డబ్బుల స్కీంతో ఏకంగా రూ.50 కోట్లు కొల్లగొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..చింతపల్లి మండలం మాల్ (గోడుకొండ్ల )వద్ద మదిని సంజయ్‌రెడ్డి కుమారుడు మనీష్ రెడ్డి గత నాలుగేళ్ల క్రితం మనీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడర్స్ పేరుతో ఆఫీస్ తెరిచాడు.వంద పెట్టబడితో 2వందలు,వెయ్యి పెడితే 2 వేలు,పదివేలు పెడితే ఇరవై వేలు, లక్షతో రెండు లక్షలు అంటూ డబుల్ దమాకా ఆశ చూపించాడు.మొదట్లో కొందరికి చెప్పినట్లుగానే ఇచ్చి నమ్మించాడు.ఏకంగా గ్రామానికి చెందిన 10మంది ఏజెంట్లను పెట్టుకొని వారికి నెలకు రూ.16 వేల జీతం ఇస్తూ టార్గెట్ పెట్టుకుని మండలంతోపాటు మర్రిగూడ,నాంపల్లి,యాచారం, ఇబ్రహీంపట్నం,కరీంనగర్,నిజామాబాద్ , చౌటుప్పల్ ,హైద్రాబాద్ వరకు విస్తరించాడు.దీంతో మనీష్‌రెడ్డి మనీ ట్రాప్‌లోకి సామాన్యులేకాదు ప్రభుత్వ ఉద్యోగులు కూడా చేరిపోయారు.ఆశ అన్ని మరిచేలా చేస్తుంది.వేలు లక్షలు పెట్టుబడి పెట్టారు.మొత్తం 200మంది దగ్గర సుమారు రూ.50 కోట్లు కొల్లగొట్టి కొంతకాలం కొందరికి ఇంటికి,వాహనాలకు లోన్లు ఇస్తానని నమ్మించాడు.ఆ తరువాత ఇదిగో అదిగో అంటూ కాలం వెళ్లదీసి మనీష్‌రెడ్డి



గత 7 నెలలుగా వడ్డీ చెల్లించకపోవడంతో అప్రమత్తమైన బాధితులు వత్తిడి పెంచారు.ఇక చేసేదేమి లేక అతనే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తనపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని గ్రామస్తుల వేధింపులు భరించలేకపోతున్నానంటూ చిత్రంగా తనపై తానే ఫిర్యాదు చేసుకున్నాడు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకుని వడ్డీ ఇవ్వకున్నా పర్వాలేదు అసలైనా ఇవ్వమని అడుగగా, నాదగ్గర రూపాయి కూడా లేదు జైల్లో పెట్టుకుంటారా,చంపేస్తారా చంపేయండి అంటూ మొండికేయడంతో గ్రామస్తులు చేసేదేమీ లేక ,పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు వద్దు పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుందామని గ్రామానికి తీసుకొచ్చారు. గ్రామ పెద్దల సమక్షంలో డబ్బులు ఎప్పుడు ఇస్తావని200మంది ఇంటికి వెళ్లి నిలదీయగా,నిందితుడు మనీష్‌రెడ్డి 100 కు కాల్‌చేశారు.పోలీసులు వచ్చి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.స్వల్పకాలంలో తక్కువ పెట్టుబడితో అధిక మొత్తం ఇస్తానని చెప్పేవారితో జాగ్రత్తగా ఉండాలని ఇలా ఎవరైనా మోసం చేసే ప్రయత్నం చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు.ఈ కేసులో కొసమెరుపు ఏమిటంటే కొందరు లక్ష నుండి 10లక్షలు పెట్టుబడి పెడితే ,ఒక ప్రైవేట్ బ్యాంకు మేనేజర్‌తో సహా ఓ ప్రభుత్వ బ్యాంక్ క్యాషియర్ 60లక్షలు పెట్టుబడి పెట్టినట్లు సమాచారం.

## వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

**చిట్యాల, జులై 08, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని చిట్యాలలో పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రెమిడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య నాయకులు ఏర్పుల పరమేష్, ఎస్.కె. ఇబ్రహీం, మేడిశెట్టి ఉమాశంకర్, శుకూర్, ఎస్ ముబిన్, గంటా శ్రీనివాస్‌రెడ్డి, కుక్కల టిల్లు, బాంబే మహేష్, బోలుగూరి నాగరాజు, శీలా సత్యనారాయణ, పీట్ల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ధరఖాస్తుల స్వీకరణ

*చింతపల్లి,8జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపిడివో సుజాత ధరఖాస్తులను స్వీకరించారు.మండలంలోని వివిధ గ్రామాలనుంచి వచ్చిన ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 91 ఫిర్యాదులు వచ్చాయని,వాటిని సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో విద్యార్థి నాయకుని ఎన్నిక

చండూరు,8జులై,(ప్రభాతవార్త):

చందూరులోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ ఉప్పు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. గత శనివారం నాడు పాఠశాలలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించిన వట్టి రాకేష్ ఎస్‌పిఎల్ (స్కూల్ పీపుల్ లీడర్) ఎన్. హన్సిక, డిప్యూటీ ఎస్‌పిఎల్‌గా జె. నిఖిత, సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా ఆర్. అలకనంద, ప్రధాన కార్యదర్శిగా బి. ఐశ్వర్య, క్రీడా విభాగం కార్యదర్శిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. వీరిచే ఎస్ఐ సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్నికలపై అవగాహన, పరిపాలన జ్ఞానం అందించడం పట్ల గాంధీజీ స్కూల్ యాజమాన్యం ను , కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు




బాగా ఉపయోగ పడతాయని ,విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఎన్ఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా ధ్యాయన మందిర ద్వితీయ ఆవిర్భావ

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం ఎస్. లింగోటం గ్రామంలోని సర్వేజనా సుఖినోబవంతు సౌజన్యంతో యోగా ధ్యాన మందిర్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యోగా ఆసనాలు నిర్వహించారు. వేడుకల్లో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సోమ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి సోమ శ్రీనివాస్‌రెడ్డి, గంగాపురం గంగాధర్, బాతరాజు లింగస్వామి, రాచకొండ శ్రీనివాస్, గోద గోవర్ధన్, పాపయ్య తదితరులున్నారు.

## అశోక్‌గౌడ్‌ను పరామర్శించిన మాజీ ఎంపి బూర

బీబీనగర్, జూలై 8 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన బిజెవైఎం మండల అధ్యక్షులు వంశీగౌడ్ కసగోని అశోక్‌గౌడ్ తండ్రి ఇటీవల కిడ్నీ సమస్యపై వైద్యం చేయించుకున్న విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, మాజీ అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, కడెం పాండు, కాసుల శ్రీకాంత్, కోతి ప్రదీప్‌గౌడ్, వంశీ తదితరులున్నారు.

## న్యాయవాదిపై చేయి చేసుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- న్యాయవాదుల విధుల బహిష్కరణ



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త** భద్రాచలం బార్ అసోసియేషన్ నాయకుడు, న్యాయవాది కృష్ణప్రసాద్ పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు సరిగా లేదని దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడమే కాకుండా బేడీలు వేసి కోర్టుకు హంతకుడి మాదిరిగా తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మాట్లాడుతూ న్యాయవాదిపై చేయి చేసుకున్న పోలీసులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వ్యక్తికి సంకెళ్ళ వేయడం రాజ్యాంగ విరుద్ధం, శిక్షార్హం అని పోలీసులు రాజ్యాంగ ఉల్లంఘన చేశారని దుయ్యబట్టారు. పోలీస్ ఉన్నతాధికారులు ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అన్నారు. లేనట్లయితే న్యాయవాదులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తారని అన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ జడ్జి మారుతిప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, వట్టి కూటి అంజయ్య, కుక్కడపు సైదులు, చనగాని యాదగిరి, నగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, చిత్తం విశ్వనాథం, మునగపాటి గోపీనాథ్, సురేష్ నాయక్, వెంకటేష్ నాయక్, వెంకటరెడ్డి, రామలక్ష్మారెడ్డి, మహేష్‌నాయక్, కమతం నాగార్జున, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, మద్దుల నాగేశ్వరరావు, రమణారెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యమ వీరుని అవార్డు

ప్రభాతవార్త, సూర్యాపేట:



హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన మాదిగ దండోరా 30 సంవత్సరాల ఆవిర్భావ సదస్సులో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ చేతుల మీదుగా మాదిగ ఉద్యమ వీరుని అవార్డును ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వల్లేటి లక్ష్మణ్ మాదిగ అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. అవార్డు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నకి, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతా బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీరందరూ సహకారంతోనే నేడు నేను మాదిగ ఉద్యమ వీరుని అవార్డు అందుకోవడం జరిగిందని అన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

అనంతగిరి ప్రభాతవార:




గత కొంతకాలంగా జడ్పీ హెచ్ఎస్ త్రిపురవరం అనంతగిరి మండలం సూర్యాపేట జిల్లా పాఠశాలలో హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసిన వాసంశెట్టి నాగేశ్వరరావు హిందీ, ఎర్రమల సునీత పీఈటీలు పదోన్నతిపై ఇతర పాఠశాలకు వెళ్లినందున వారికి ఘనంగా వీడ్కోలు సమావేశం పాఠశాలలో ఏర్పాటు చేశారు. వీడ్కోలు సమావేశంకు ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు ఎమ్మెస్సార్ మూర్తి, పొనుగోటి కోటయ్య, నిరంజన్ రెడ్డి, ఆశాజ్యోతి, ఉపేందర్, బాలాజీ, జాకీర్, రమాదేవి, గురవయ్య, అవరమ్మలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు

చిట్యాల, జూలై 08, (ప్రభాతవార్త:

చిట్యాల మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు అందినట్లు ఎంపిడివో జయలక్ష్మి తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీకి చెందినటువంటి 4 దరఖాస్తులు, రెవిన్యూకు సంబంధించిన 13 దరఖాస్తులు, మండలానికి సంబంధించిన నాలుగు, వ్యవసాయ శాఖకు చెందిన ఒక దరఖాస్తు అందినట్లు ఆమె తెలిపారు. వచ్చిన దరఖాస్తులు అన్నిటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు వివరించారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూలై 8 (ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం కోసం ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 13,19వ వార్డుల్లో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేయడం కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, తాడూరి పరమేష్, తోర్పునూరి రవి, అన్నమోని గోవిందరాజు, జోర్క నాగేష్, ఆంజనేయచారి, నందగిరి పరమేష్, నోముల స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ తదితరులున్నారు.

## నూతన ఆవిష్కరణకు వేదిక కావాలి

-ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరణ

-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట:



నూతన ఆవిష్కరణలకు సూర్యాపేట జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ వివి అప్పారావు, డిఆర్డిఒ మధుసూదన్ రాజు, డీఎంహెచ్ కోటాచలం, డీపీఓ సురేష్ కుమార్, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, జిల్లా కోఆర్డినేటర్ రాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేదల కోసం పరితపించిన మహానేత వైఎస్సార్

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త:** పేదల కోసం పరితపించిన మహానేత వైఎస్సార్ అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బేటిబచావో బేటి పడావో కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు



గుడిపాటి లక్ష్మినరసింహ, గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్, దుబ్బ కుమారస్వామి, దోర్నాల రామచంద్రం, బండ గిరిజ అంజయ్య, బండ కిష్టయ్య, చెరుకు స్వామి, అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సత్తయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దండు సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్‌పార్టీ నాయకులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయం గా అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ అధ్య క్షుడు చీమల వీరేశం, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు కాటం సత్తయ్య, అంశల శ్రవణ్‌కుమార్, గోలి నరేష్, చింతకింది వెంకటేశం, దొండ యాదయ్య, మంకాల నరేందర్, గోలి సురేష్, మంకాల బిక్షం, పంది భాస్కర్, మంకాల మహేష్, ఉమ్మెంతల శివ, బైకాని స్వామి, తదితరలు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని మంత్రికి సిపిఐ నాయకుల వినతి

*చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆగ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సిపిఐ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో సర్వీస్ రోడ్డు ప్రక్కన డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని, గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, గ్రామంలో జాతీయ రహదారిపై వెహికిల్ అండర్ పాస్ వంతెన నిర్మించాలని, పిలాయిపల్లి కాల్వను గుండ్రాంపల్లి వరకు పొడిగించాలని, గ్రామంలో ఆర్టీసి ఎక్స్‌ప్రెస్ బస్సు రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు గౌడ్, గ్రామకార్యదర్శి జిల్లా సత్యం సహాయ కార్యదర్శి అంజయ్య అన్నారు.

## సత్తయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, జులై 08, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన దండు సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్‌పార్టీ నాయకులతో కలిసి మృతుడి నివాసానికి వెళ్లి సత్తయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు కాటం సత్తయ్య, అంశల శ్రవణ్‌కుమార్, గోలి నరేష్, చింతకింది వెంకటేశం, దొండ యాదయ్య, మంకాల నరేందర్, గోలి సురేష్, మంకాల బిక్షం, పంది భాస్కర్, మంకాల మహేష్, ఉమ్మెంతల శివ, బైకాని స్వామి, తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి

*కేతేపల్లి, జులై 08, ప్రభాతవార్త:*




మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను కేతేపల్లి మండలంలోని కొర్లపాహడ్ టోల్‌గేట్‌వద్ద ఘనంగా నిర్వహించారు. టోల్ గేట్ వద్ద ట్రామాకేర్ సెంటర్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, యంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, డిసిఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్‌రెడ్డి, వైఎస్ఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్కెల రోజులో మండలంలోని కార్మికులు అందరూ పాల్గొనాలి

### : ఆదిమల్ల సుధీర్

*కేతేపల్లి, జులై 08, ప్రభాతవార్త:*

జులై 10 2024 బుధవారం రోజున కేతేపల్లి మండల కేంద్రంలో సిఐటియు నిర్వహించే కార్మికుల హక్కులు కోరికల రోజు (ధర్నా)లో మండలంలోని సంఘటిత అసంఘటిత రంగాల్లో అతి తక్కువ వేతనం, గౌరవ వేతనంతో పనిచేస్తున్న వారు వయస్సు అయిపోతున్న పనిచేయలేని వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి బేనిఫిట్స్ లేని వారు కనీస వేతన చట్టం సాధించుకోవడం కోసం పనిభారం తగ్గించటం కోసం కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు కోసం కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి సిఐటియు కేతేపల్లి మండల కన్వీనర్ జిల్లా కమిటి సభ్యులు విజ్ఞప్తి చేశారు.




## ఎస్సై ఆత్మహత్యకు కారణమైన సిఐపై చర్యలు తీసుకోవాలి

*నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త*

అగ్రకుల అహంకారి సిఐ మరియు అతని సహచరుల చిత్రహింసల కారణంగా సమాజానికి రక్షణ కల్పించడానికి పోలీసుగా బాధ్యతలు తీసుకున్న నిమ్నవర్గానికి చెందిన ఎస్సై ఇటీవలి పురుగులమందు త్రాగి బలవన్మరణానికి పాల్పడిన ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మృతికి కారణమయిన వారిని ఉద్యోగంనుండి వెంటనే డిస్మిస్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు, యుగాని శేఖర్, శివ, నాగరాజులే కారణమని మృతుని భ్యా ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదు చేసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసుపై డిపార్ట్‌మెంట్ వారు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఎవరిని ఎదురించే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకుని కుటుంబాన్ని అనాథలుగా చేసి విగతజీవిగా మారిన ఎస్సై మృతి పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆయన చావుకు కారణమైన వారిని ఉద్యోగం నుండి శాశ్వతంగా డిస్మిస్ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చామలకు ఘనస్వాగతం పలికిన నాయకులు

*నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి భువనగిరి ఎంపిగా ఘన విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపి హోదాలో తొలిసారిగా నార్కట్‌పల్లికి విచ్చేసిన సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయంలో మండల ప్రజల సహకారంతో ఎంతో ఉందని, అందరికీ తాను రుణపడి ఉంటానని, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని అన్నారు. స్వాగతం పలికిన వారిలో వడ్డె భూపాల్ రెడ్డి , కొమ్మనబోయిన మల్లేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, శ్రీపతి గణేష్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, జులై 8 ప్రభాతవార్త*

మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పంగ యాదయ్య కుమారుడు గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మండల మాజి ఎంపిపి సూదిరెడిడ నరేందర్ రెడ్డి ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని తెలిపి సోమవారం మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి కుటుంబానికి రూ.10,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట గ్రామ మండల నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజాదర్బార్

## పెద్దఎత్తున తరలివచ్చి మంత్రికి వినతి పత్రాలు అందజేసిన ప్రజలు
## మున్సిపల్ పార్కులో 3 గంటలపాటు ప్రజల నుంచి వినతులు స్వీకరణ
## కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ అర్బన్, జులై 8, ప్రభాత వార్త**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు వినతులు వెలువెత్తాయి. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయ సమీపంలో గల మున్సిపల్ పార్కులో మంత్రి మూడు గంటల పాటు ప్రజా దర్బారు నిర్వహించారు. నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను ఓపికగా విన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొన్ని సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంత మంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ వివిధ శాఖల అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,



పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

,

# ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసిన వారిపై తహసిల్దార్ సర్వే

**నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిదిలో 243, 244 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన ఆక్రమణదారులపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు ఆధ్వర్యంలో సర్వే చేశారు. నేరేడుచర్లలో నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం సుమారు 2014 సంవత్సరం నుండి ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. 2018 సంవత్సరంలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో 243, 244 సర్వే నెంబర్లలో గుడిసెలు వేసి పేదలు ఆ క్రమించుకున్నారు. అప్పటి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్, ఇతర అధికారులకు ఎన్నో వినతిపత్రాలు అందజేసి దీక్షలు కూడా చేశారన్నారు.ప్రస్తుతం వేసిన గుడిసెలను పోలీస్,



రెవిన్యూ సిబ్బంది తొలగించగా 2022వ సంవత్సరంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో తిరిగి మరోసారి గుడిసెలు వేశారు. దీంతో నేడు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గుడిసెలు వేసి ఆ క్రమణలు చేసిన వారిలో వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సయ్య, సర్వేయర్ గాయత్రి, రెవిన్యూ సిబ్బంది రాజు, సందీప్, కళ్యాణ్, విజయ, పద్మ, ఇందిర, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# గఫార్ మృతికి సంతాపం



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిఐటియు అనుబంధ సంఘం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గఫార్ (61) సోమవారం మృతి చెందారు. గఫార్ బిల్డింగ్ వర్కర్స్ సంఘ నాయకుడిగా హక్కుల కోసం పోరాడారని పలువురు నాయకులు అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్, బంకా శ్రీనివాసరెడ్డి, పెద్దబ్బాయ్ ఆయన భౌతికకాయంపై పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో నాయకులు తమ్మిశెట్టి రాములు, కంచుపాటి రాంబాబు, షేక్ ముస్తాఫా, చల్లా జయకృష్ణ, వినాయకరావు, మన్నెం సైదులు, భూపతి శ్రీను, నాగయ్య, నాగుల్‌మీరా, గడ్డం పర్వతాలు, పల్లపు రామకృష్ణ, పిల్లలమర్రి వెంకన్న, ఉప ్వతల నరేష్, పెద్దోజు సూర్యనారాయణచారి, కర్నె నాగయ్య, ములకలపల్లి పద్మ, వీరనాగేశ్వరరావు, కలకొండ వీరస్వామి, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి

**మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త**

ఎన్నికల్లో కాంగ్రెస్‌రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లివెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్థార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రాన్ని అందజేశారు.పంటల సాగుకు రైతాంగం సన్నద్ధమవుతున్నప్పటికీ రుణమాఫి, పంటభీమా, రైతుభీమాకౌలు రైతులకు రైతు భరోసా అమలు కావడం లేదన్నారు. పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేట్

# ప్రజా పాలన వదిలేసి పార్టీ చేరికలపై సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి: ఒంటెద్దు



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికి వొదిలేసి ఇతర పార్టీల నాయకులను, ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి పెట్టారని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకుల, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పరిపాలన జరగడం లేదని ముఖ్యంగా నిరుద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారని అన్నారు.ఇతర పార్టీల గుర్తులపై గెలిచిన నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకొని లబ్ది పొందాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన నాయకులను రాజీనామా చేయించి గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ విషయమై ఏఐసిసి నేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ సమర్పిస్తామని అనా న్నరు. రాబోయే కాలంలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్, కడియం వెంకటరెడ్డి, పచ్చిపాల ఉపేందర్, కెఎల్ఎన్.రెడ్డి, చంద్రమౌళి, ములకలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**హాలియా, ప్రభాతవార్త. జులై 8:**

అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు మొట్టమొదటి సారి రుణమాఫీ చేసిన, ఉచిత కరెంటు ఇచ్చిన, రైతులకి కరెంటు బకాయిల , పేద ప్రజలకు అరోగ్య శ్రీ పథకంతో కార్పోరేట్ వైద్యం అందించి పాలనలో ప్రజల మనుసు గెలిచి ప్రజల గుండెల్లో చిరస్థాయి కిర్తీని సంపాదించిన దివంగత నేత వైఎస్అర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ గౌరవ సలహాదారుడు యడవల్లి నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, మజహార్ మొయినుద్దీన్, పాండునాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, నకిరేకంటి సైదులు, పాంపాటి శ్రీనివాసులు, గడ్డం రమణయ్య, గౌస్, చెరుపల్లి ముత్యాలు, నామిని సుధాకర్, పాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కొమ్మనబోయిన శేఖర్, వర్కాల మల్లారెడ్డి, శంకర్, కృష్ణ, వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం



**హాలియా, ప్రభాతవార్త. జులై 8:**

విద్యార్థులను తీర్చిదిద్దడంలో పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమని చల్మారెడ్డిగూడెం స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ గడుసు ప్రకాష్ అన్నారు. సోమవారం అనుముల మండలం పాలెం ప్రాథమిక పాఠవాలలో పని చేసిన ప్రదానోపాధ్యాయులు ప్రసాద్ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు విశేషంగా కృషి చేశాడని అదే విధంగా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించినట్లు ప్రశంసించారు. అదే విధంగా రామడుగు ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకన్న, సోమగారి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ కె.జయమ్మ, బీళ్లకంటి లక్ష్మమ్మ శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్, గడ్డమీద విజయలక్ష్మి, మద్దెల సైదమ్మ, సాయి, సీఅర్‌పీ శ్రీనివాస్, కవిత, యాదగిరి, జిల్లా శేఖర్, మామిడి రవి, జిల్లా హరిబాబు, కోటేష్, రావుల మల్లయ్య, జక్కల రమేష్, గిరి, బ్రహ్మాచారి, సతీష్, కాశయ్య, జానయ్య, శ్రీనివాస్, రేణుక, ఉపాధ్యాయులు పుష్పలత, గ్రేస్ రమోల , పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి



**చిట్యాల, జులై 08, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ రైతుకు రెండు లక్షల రుణమాఫీని తక్షణమే చేయాలని డిమాండ్‌చేస్తూ బిజెపి మోర్చా నాయకులు డిప్యూటీ తహశీల్దార్ రాగ్య నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు అన్ని రకాల విత్తనాలు అందించాలని, నకిలి విత్తనాల కట్టడికి జిల్లా స్థాయిలో ఐపిఎస్ అధికారిని నియమించాలని కోరారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ. 7500 చొప్పున రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఆయిల్ ఫామ్ రైతులకు కేంద్రం అందజేస్తున్న వ్యవసాయ పెట్టుబడుల కొరకు హెక్టారుకు రూ.10 500 వారి ఖాతాలో జమ చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఫసల్‌భీమా అమలు చేయాలని, అప్రకటిత కరెంటు కోతలను ఎత్తివేసి, రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, యంత్ర పరికరాలకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టి భూగర్భజాలను కాపాడాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చికిలంమెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం యాదవ్, సామ మహేందర్‌రెడ్డి, మాస శ్రీనివాస్, గుండాల నరేష్‌గౌడ్, అంశాల అనిల్ కుమార్, బొంతల సుదర్శన్‌రెడ్డి, మైసయ్య, కర్దురు సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదుల పట్ల జర భద్రం

## సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దూరమంటున్న వైద్యులు



*నల్లగొండ అర్బన్, జులై 8, ప్రభాత వార్త:*

వానలు కురుస్తున్నాయి... వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈ సమయంలో వ్యాధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముంది. సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల భారిన పడకుండా ఉండవచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఒక సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడిచేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో వైరస్‌లు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఈ సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో నలుగురికి జలుబు, ఇద్దరికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. వైరల్ జ్వరాలు ఆకస్మాత్తుగా సోకుతాయి. తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పుల మధ్య రోగి నిస్సత్తువగా మారిపోతాడు. కొందరిలో ఒంటిపై దద్దుర్లు, వాంతులు, అరుదుగా విరేచనాలు కనిపిస్తాయి. మరికొందరిలో జలుబు వంటి లక్షణాలేవీ లేకుండానే జ్వరాలు వస్తుంటాయి. సాధారణంగా వీటిని విష జ్వరాలు అంటారు. వాటంతట అవే తగ్గిపోయే సాధారణ వైరల్ జ్వరాలు కూడా కొన్ని ఉన్నాయి. తప్పనిసరిగా చికిత్స తీసుకోవాల్సిన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటివి ఈ ఫీవర్‌కిందకే వస్తాయి.

### వీటి ప్రభావం వల్ల :

శరీరంలోని కణాలపై వైరస్ దాడి చేస్తుంది. వైరల్ ఫీవర్‌తో ముఖ్యంగా శ్వాస వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. వైరస్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటే నరాలపై దాడి చేస్తుంది. దీంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. రోగి బలహీనంగా మారి ఆహారం పూర్తిగా తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

### వైరల్ ఫివర్ రావడానికి కారణం :

వైరల్ ఫివర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వాపిస్తుంది. కలుషిత నీరు. ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. చల్లదనం తీవ్రత పెరగడంతో రక్త నాళాలు కుంచించుకుపోతాయి. దీంతో రక్త సరఫరా నెమ్మదిస్తుంది. రక్తంలో ఉండే తెల్ల రక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందే అవకాశమున్నందున జాగ్రత్తగా చూసుకోవాలి.

### లక్షణాలు ఇలా...

ఒళ్లునొప్పులు, జ్వరం, నీరసం, ఒంటిపై దుద్దుర్లు, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతునొప్పి, ముక్కు కారడం, దగ్గువంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలుగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి.

### వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

వైరల్ ఫీవర్ ఇన్‌ఫెక్షన్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఆహారం షేర్ చేసుకోకపోవడం మంచిది. చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వానలో వెళ్తేగొడుగు, రెయిన్‌కోట్స్ తప్పనిసరిగా వాడాలి. కాచి, చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. పిల్లలకు పండ్లు ఎక్కువగా తినిపించాలి. నూనె పదార్థాలు ఎక్కువగా వాడొద్దు. వానలో తడిసినప్పుడు జలుబు గొంతునొప్పి లాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

### ప్రథమ చికిత్స :

వైరల్ ఫివర్‌కు సంబంధించిన లక్షణాలు రెండు, మూడు కనిపించిన రోగికి ఎక్కువగా నీళ్లు తాగించాలి. దీంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటుంది. రోగికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. ముఖ్యంగా రోగి ఆందోళనకు గురికాకుండా చూసుకోవాలి. తాజా కొత్తిమీరతో చేసిన టీ, మెంతి వాటర్ తాగించాలి. దీంతో వైరస్ నాశనం అవుతుంది. పెద్దవాళ్లకైతే గంజి తాగించడం మంచి పద్దతి. ఇది వైరస్‌ను ఎక్కువకాలం బతకనివ్వదు.

### అప్రమత్తంగా ఉండాలి :

డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డి.ఎం.హెచ్.ఓ. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలి. దోమ తెరలను వినియోగించాలి.పూల కుండీలు, ఎయిర్ కూలర్ల నీటి గొట్టాల్లో నీరు నిల్వ ఉండుండా చూసుకోవాలి. చట్టటివి కాకుండా వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

*మఠంపల్లి జూలై 8 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పోలీసులు సీజ్ చేశారు. మండలకేంద్రానికి వంగవేటి చినరామయ్య ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం, తవనం శ్రీనివాసరెడ్డి ఇంటిలో నిల్వ ఉంచిన 20 క్వి ంటాళ్లు, మొత్తం 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులుమాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినా, అక్రమ వ్యాపారం చేసినా కఠిన చర్యలుంటాయని ఆయన అన్నారు.

# ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

**-ఉమ్మడి మండలంలో 53 దరఖాస్తులు స్వీకరణ**

**- ప్రతి దరఖాస్తున్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారిస్తాము**

**-మండల ప్రత్యేకాధిరి నాగమల్లేశ్వర్‌రావు**



*పెద్దఅడిశర్లపల్లి,జూలై08,ప్రభాతవార్త:*

ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కారించేందుకు మండలంలోని అన్నిశాఖల అధికారులు సంయుక్తంగా ప్రతి సోమవారం మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర్‌రావు అన్నారు, ప్రజల ను ంచి వచ్చిన వినతులను స్వీకరించి ప్రజావాణి ఆన్‌లైన్‌లో దరఖాస్తును నమోదు చేయడంతో పాటు దరఖాస్తుదారున్నికి రసీదును అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును తక్షణమే పరిష్కారించేయందుకు కృషి చేస్తామని అన్నారు, మండలంలో ఉన్న అన్నిశాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమన్నికి హాజరు కావడం జరిగింది, ఉమ్మడి పిఏపల్లి మండలంలో మొత్తం 53 దరఖాసు ్తలు స్వీకరించడం జరిగింది, మండలంలో ఎక్కువగా రెమిన్యూ, ఫించన్లుకు ప్రజల నుంచి దరాఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు, 53 దరాఖాస్తుల్లో రెవిన్యూ సంబందించి 27, పంచాయతీరాజ్‌కు సంబంధించి 26 దరాఖాస్తులు వచ్చినావి, ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు, మండల కేంద్రంలో ప్రతి సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.చంద్రమౌళి, పిఏపల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, గుడిపల్లి తహశీల్దార్ నర్సింహ్మారావు, ఎంఈఓ తరిరాములు, ఎఈఓ పాండు, ఎంపివో ఎస్‌పి.వెంకన్న, ఎపివో శ్రీనివాస్, ఎపియం, విజయ్‌కుమార్, అన్నిశాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలి

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

*నల్లగొండ అర్బన్, జులై 8, ప్రభాతవార్త :*

తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అన్ని స్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడం శుభపరిణామామని సమస్యలపరిష్కారం కోసం వేసిన కమిటీలతో శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా ప్రజా పాలన అందించాలని కోరారు. సోమవారం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశాలోకల వెంకట రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విభజన చట్టాలను త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత అసెంబనఈల ఎన్నికలో కాంగ్రెస్ ప్రజలకు ఆరు గ్యారంటీలతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడంజరిగిందని వాటిలో కొన్ని హామీలు అమలు జరుగుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో హామీలు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత పది ఏళ్లుగా అర్హులైన పేదలకు డబల్ బెడ్‌రూమ్ ఇల్లు, రేషన్ కార్డు నోచుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆసరా పించన్లను మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. అదేవిదంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడానికి వేలం వేయాని చూస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బొగ్గు గనులను నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగమార్గంతో పాటు నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరగాపూర్తిచేయాలని కోరారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టా నరసింహారెడ్డి,




సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేదందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బంటు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకటరమణ, ఆర్.అంజాచారి, గురుజ రామచంద్రం, బలుగూరి నరసింహ, టి.వెంకటేశ్వర్లు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన

## -షీటీమ్ ఎఎస్ఐ తబిత

*మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త*

మారిన నూతన చట్టాలపై స్థానిక హౌజింగ్‌బోర్డులోని లిటిల్‌ఫ్లవర్‌స్కూల్ అవరణలో సోమవారం మిర్యాలగూడ షీటీమ్ అధ్వర్యంలో బాలబాలికలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ షీటీమ్ ఎఎస్ఐ తబిత ముఖ్యఅతిధిగాపాల్గొని విద్యార్థినిలకు ప్రస్తుతం మారిన చట్టాల పట్ల, ఉల్లంఘిస్తే ఎదుర్కొనే వాటిపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మైనర్లు చేయ్యకూడని పనులు, వాటి వలన వారి తల్లిదండ్రులు చట్ట ప్రకారం పడే కష్టాలను వివరించారు. ఎక్కడైనా అసాంఘీక చర్యలు, ప్రమాదాలు, ఆడపిల్లలను అవమానించిన, వారి స్వేచ్ఛకు భంగం కలిగించిన వారి పట్ల కొత్త చట్టం ప్రకారం తీవ్ర కఠిన శిక్షలు పడుతాయన్నారు. 100 నెంబర్‌కాల్ చేసినప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, జిల్లా, రాష్ట్రం పేరును వివరంగా చెప్పితే పోలీస్




యంత్రాంగంవెంటనే స్పందించి ప్రజలను కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా 8 నుండి 10వ తరగతి పిల్లలు బడికి, ఇంటికి వెళ్లేటప్పుడు పలు జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజన్, హెడ్‌మాస్టర్ టి.సుజయ్‌కుమార్, డైరెక్టర్ ఝాన్సీ జయరాజన్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీఅధ్వర్యంలో పట్టణంలోని బంగారుగడ్డలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మహాప్రస్థానం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి పేదలు, బడుగు, బలహీనవర్గాల, రైతు, రైతుకూలీలకార్మికవర్గాల సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన పలు పథకాలు నేటికి ఆదర్శనీయమన్నారు. పేదలకు నాణ్యమైన, మెరుగైన కార్పోరేట్ వైద్యానికి అందించేందుకు ఆరోగ్యశ్రీ



పథకాన్ని, ఉన్నత విద్యను ప్రోత్సాహించేందుకు ఫీజురీయంబర్స్‌మెంట్, జలయజ్ఞం పేరుతో తాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం తదితర కార్యక్రమాలను చేపట్టారన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఈనెల 11నుండి 14 వరకు నాలుగు రోజులు పాటు కాంగ్రెస్‌పార్టీ, బిఎల్ఆర్ బ్రదర్స్ అధ్వర్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, బంటు లక్ష్మీనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, చిలుకూరి బాలు, చల్లా వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు. బాదలాపురంలో...మిర్యాలగూడ మండలం బాదలాపురంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బసవయ్యగౌడ్, బొంగరాల కిరణ్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి వెంట హరితేజకృష్ణగౌడ్, మట్టయ్యగౌడ్, చంద్రమోహన్, రామనాథం, మహేష్‌లున్నారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెన్నార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బిజేపీ భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వారిగా ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు గెలుపు దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, పార్లమెంటు ప్రభారి పాపారావు, అసెంబ్లీ ప్రభారి పి సాంబయ్య, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ శీను, మూడు నారాయణ రెడ్డి, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చందా మహేందర్ గుప్తా, ఏన్నం శివ, ఉట్కూర్ అశోక్, మండల అధ్యక్షులుపాల్గొన్నారు.



## అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి

### -ఆర్టీసీ అధికారులతో భువనగిరి ఎమ్మెల్యే

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ, పోచంపల్లి, బిబినగర్, భువనగిరి మండలాలలో పలు గ్రామాలకు(30 రూట్లకు) నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలని, వివిధ గ్రామాలకు ప్రస్తుతం ఉన్న సర్వీసులను పొడగించి బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం క్యాంప్ ఆఫీసులో డిపో మేనేజర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భువనగిరి మీదుగా హైదరాబాద్ వైపు, వరంగల్ వైపు వెల్లు బస్సులను రాత్రి 7 గంటల తరువాత బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ఆపాలని, భువనగిరి బస్టాండకు తప్పనిసరిగా రావాలన్నారు. ఈ సమావేశంలో ఉప్పల్, సికింద్రబాద్, చంగిచర్ల, హయత్ నగర్, కంటోన్మెంట్, దిల్ సుక్ నగర్, నల్లగొండ, యాదగిరిగుట్ట డిపో మేనేజర్లు నల్లగొండ రిజనల్ మేనేజర్, అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయం

*మిర్యాలగూడ, జూలై 8 ప్రభాతవార్త*



విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసవయ్యగౌడ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామంలో గాదెనబోయిన మట్టయ్య, హరితేజకృష్ణగౌడ్ అధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, వాటర్‌బాటిళ్లను బసవయ్యగౌడ్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతనందించేందుకు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలగిరి అశోక్, మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్, నరసింహ, నరేష్, శ్రీను, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క శైలజ, హెడ్‌మాస్టర్ సత్యావతి, అంగన్‌వాడీ టీచర్ సునీత ఆశావర్కర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల - నూనెగూడెం వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

## -సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

*గుండాల ప్రభాతవార్త:*



నూనెగూడెం-గుండాల గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని ప్రజలకిచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పోరుయాత్రలో భాగంగా ధ్వంసమైన బ్రిడ్జిని సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాన పనులు ప్రారంభిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తక్షణమే స్పందించి గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగిన ప్రారంభించాలని, లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సీపీఎం మండల కార్యదర్శి మద్దాపురం రాజు, నాయకులు దాసరి పాండు, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్, బాలయ్య, యాకన్న, లింగయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వర్కర్స్‌కి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్



నూతనకల్,8జూలై,ప్రభాతవార్త:

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్‌కి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ల గోపాల్ డిమాండ్ చేశారు.సోమవారం మిషన్ భగీరథ ప్లాంట్ ఇన్చార్జ శేఖర్‌రెడ్డికి తమ సమస్యలను తెలియజేసి మాట్లాడారు. గత 5 నెలలనుండి మిషన్ భగీరథ సనస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్‌కి వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు అనేక అవస్థలు పడుతున్నాయని,తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకుని మిషన్ భగీరథలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్‌ను కాంట్రాక్టర్‌లు, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని దీంతో కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.నేడు ధరలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచకుండా శ్రమ దోపిడికీ పాల్పడుతున్నారని,కనీస వేతనం 27వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి 8 వేల నుండి 10వేల లోపు వేతనాలు చెల్లిస్తున్నారని, వెట్టిచాకిరీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించే విదంగా ప్రభుత్వం ,అధికారులు,కాంట్రాక్టర్‌లను ఒత్తిడి తీసుకురావాలని కోరారు.లేనిపక్షంలో ఆంధోళన నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య,రవీందర్‌రెడ్డి,సత్యనారాయణ,గంట రామకృష్ణ, వెంకన్న, సతీష్,సైదులు,రాము,మహేష్, గురువ య్య,ప ారికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు



నూతనకల్,8జూలై,ప్రభాతవార్త:

దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.అనంతరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ,రైతు రుణమాఫీ ,ఉచిత విద్యుత్,ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు రాములు గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మట్టిపల్లి సురేష్,మండల యువజన నాయకులు వేల్పుల ఉదయ్ యాదవ్,తొ ఐకునూరి మధు గౌడ్, షేక్‌పాషా, పంతంగి దశరథగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాద్యాయులకు ఘన సన్మానం

నూతనకల్,8జూలై,ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కట్ట భద్రమ్మ రాజిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాద్యాయులుగా పని చేసి బదిలీపై వేరే గ్రామ పాఠశాలలకు వెళుతున్న ఉపాద్యాయులను సోమవారం విద్యార్థులు ,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాద్యాయిని,ఉపాద్యాయులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో తోణుకునూరి సైదులు గౌడ్,కుంట పవన్‌రెడ్డి,చూడి విజయరెడ్డి, శనిగల శ్రీనివాస్,మిరియాల ప్రవీణ్,పబ్బతి సుమన్,చూడి ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, పాపిరెడ్డి, వరుశురాములు,ప్రధానోపాద్యాయులనెల్సన్,ఉపాద్యాయులు షాబుద్దీన్,రజిత,జయమ్మ,రజిత,ఝాన్సీ,అవిలయ్య, సోమ య్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గరిడేపల్లి, జూలై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని కాచవారిగూడెం గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఒక రైతు మృతి చెందాడు. కాచవారిగూడెం గ్రామానికి చెందిన కోడి నాగరాజు(40) పొలంవద్ద వరి నారు పోసేందుకు వెళ్లాడు. పొలం వద్ద కొన్ని రోజుల క్రితం కరెంటు స్తంభం సగానికి విరిగిపోవటంతో దాని స్థానంలో కొత్త స్తంభాన్ని వేస్తున్నారు. ఆస్తంభం హైపవర్ విద్యుత్ లైన్‌లు ఉండటంతో స్తంభాల కింద వైరును అయిదుగురు కలిసి లాగుతున్నారు. ఈసమయంలో ప్రమాదవశాత్తు వైరు హైపవర్ విద్యుత్ లైన్‌లకు తగిలింది దీంతో నాగరాజుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. మిగిలిన నలుగురు గాయాలతో అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. చనిపోయిన నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

గరిడేపల్లి,జూలై 8 ప్రభాతవార్త



మధ్యాహ్నభోజన బిల్లులు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు, సోమవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎంఎస్ భవన్‌లో జరిగిన మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్నభోజన కార్మికులకు ఐదు నెలలుగా గుడ్ల బిల్లులు రావటంలేదని తెలిపారు. కార్మికుల వేతనాలు కూడా ఆరు నెలల నుంచి రావటం లేదని తెలిపారు. ఎన్నికల ముందు మధ్యాహ్న భోజనాల ఏజెన్సీ కార్మికులకు నెలకు 16వేల రూపాయల వేతనాలు ఇస్తామని హామి ఇచ్చి కనీసం పెండింగ్ బిల్లులు కూడా ఇవ్వటంలేదని ఆరోపించారు. కట్టెల పొయ్యితో ఇబ్బంది పడుతున్నారని, వెంటనే గ్యాస్ పొయ్యిలు అందించాలని కోరారు. ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడం అభినందించతగ్గ విషయమని పేర్కొన్నారు. ఎంతో కష్టపడి కార్మిక వర్గం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అలాంటి కార్మికవర్గాలను విస్మరించడం సరైందికాదని తెలిపారు. ఇప్పటికైన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

త్రిపురారం,8జూలై,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన తెలకపల్లి సైదులు సోమవారం అనారోగ్యతో మృతి చెందడంతో స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆయన మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,అండగా ఉంటానన్నారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయ ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట నగిరి శ్రీను,రమేష్,కమలహాసన్,తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

రామన్నపేట, జూలై8 ప్రభాతవార్త



ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం పట్టణ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్దానిక సుభాష్ సెంటర్లో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్బంగా పట్టణ కాంగ్రేస్ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, ఆకవరపు మదుబాబులు మాట్లాడుతూ వైఎస్సార్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆ మహనీయుని మరణం పార్టీకి తీరని లోటని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మాద్ రేహాన్, మహ్మాద్ నాజర్, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, సాల్వేరు లింగం, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, లెంకట ప్రవీణ్, మహ్మాద్ రిజ్వాన్, గోదాసు శ్రీను, బట్టె సంతోష్‌కుమార్, పల్లపు రవి, మీర్జా ఇనాయితుల్లాబేగ్‌లు పాల్గొన్నారు.

# యజ్ఞ ఫౌండేషన్ ఆద్వర్యంలో పుస్తకాల పంపిణి

రామన్నపేట, జూలై8 ప్రభాతవార్త



మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని విద్యార్ధినీ, విద్యార్దులకు స్వామి వివేకానందుని జీవితం-సందేశం పుస్తకాలను సోమవారం యజ్ఞ ఫౌండేషన్ సంస్ద అద్యక్షులు పాలెం వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వామి విదేకానందుడు ఒక ఆదర్శవంతమైన విలువలు కలిగిన మహోన్నత వ్యక్తని, స్వామీజీని ప్రతీ విద్యార్ది ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాట మహేందర్, బడుగు హరినాధ్, ఉదయ్‌కిరణ్, నల్ల భూమిక, కాకులారం రాణాప్రతాప్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కల పంపిణి

నూతనకల్,8జూలై,ప్రభాతవార్త:

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఎంపిడివో సునీత ఇంటింటికీ మొక్కలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మొక్కను నాటి సంరక్షించాలని,అది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ,కారోబార్ శ్యామ్,ఫీల్డ్ అసిస్టెంట్ లింగయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

## -ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మా గ్రామీణ వైద్యుల మీదు జరుగుతున్న దాడులను ఆపి మా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి గత వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009వ సంవత్సరంలో మా యొక్క సమస్యను గుర్తించి పారామెడికల్ బోర్డు నందు మాకు ఒక వెయ్యి గంటల శిక్షణ ఇచ్చినప్పటికీ ఎలాంటి పరీక్ష, సర్టిఫికెట్ ఇవ్వలేదు. పైగా మేము చాలా సంవత్సరముల నుండి ప్రతి గ్రామములో జీవనోపాధిగా అనుభవంతో స్థాయికి తగ్గట్లుగా వైద్యము చేస్తున్నాము. సరైన జీవనోపాధి లేక ఇదే వృత్తిని నమ్ముకుని బ్రతుకుతున్నాము. ఈ ప్రభుత్వం ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధముగా మమ్మలని గుర్తించి సర్టిఫికెట్ ఇప్పించి వైద్యులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు కొంద సోమయ్య పాల్గొన్నారు.




## మునిసిపాలిటీ అభివృద్ధి లక్ష్యం

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధి 11వ వార్డులో జూకంటి రామస్వామి ఇంటి నుండి ఎగ్గిడి సిద్దులు ఇంటి వరకు మున్సిపల్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూకంటి శంకర్, జూకంటి ఉప్పలయ్య, దయ్యాల సంపత్, వెంకటేష్, రాము, ఎగ్గిడి సిద్దులు, ఎండి.అమ, ఏఈ శ్రీరాములు, కమిషనర్ లక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## -ప్రమాద నివారణకు సేఫ్టీ మోకులు తక్షణమే ఇవ్వాలి

## -కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో సోమవారం జిల్లా అధ్యక్షులు రాయగిరి కృష్ణయ్య అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ హాజరై మాట్లాడుతూ.. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతిపత్రం ఇచ్చామని, కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సంఘం రాష్ట్ర సలహాదారు మాటూరు బాలరాజు, జిల్లా కమిటీ నాయకులు ధూపటి వెంకటేష్, బత్తిని బిక్షం, అంతటి అశోక్, గాజుల ఆంజనేయులు, మచ్చ నరసింహ, పాండాల మైసయ్య, మట్ట బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, బావల పెళ్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### -రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

*భువనగిరి ప్రభాతవార్త:*



వివిధ సమస్యల నిమిత్తం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్‌లు ప్రజల నుండి 59 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు జిల్లా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 39, గ్రామీణాభివృద్ధి శాఖ 5, విద్యాశాఖ 4, సర్వే ల్యాండ్ రికార్డు 2, అటవీ శాఖ 2, విద్యుత్ శాఖ 2, పోలీస్, పంచాయతీ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, లీడ్ బ్యాంక్ మేనేజరు, మున్సిపాలిటీ శాఖల నుంచి ఒక్కొక్కటి ఉన్నాయి.

# రైతు కూలీలకు ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని కౌలు రైతులకు 15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఫసల్ బీమా యోజన అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర పిలుపుమేరకు సోమవారం భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ శాఖ, మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ క్యార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గుండె నర్సింహులు, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, యాదవ్, భోనగిరి శ్యామ్, మందోజు నరేష్, అలేటి కర్ణ, పోకల రాము, బుచ్చిబాబు, సురేష్, అజయ్, విజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ చెక్ అందజేత

*వలిగొండ ప్రభాతవార్త:*



పట్టణానికి చెందిన ఎదురుగట్ల నర్సమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన ఎల్వోసీ రూ.1,50,000 చెక్కును నర్సమ్మ కుటుంబ సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, బోళ్ల శ్రీనివాస్, గరిసె రవి, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామీ, ఉద్దగిరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న సినీనటి మంచు లక్ష్మి

## -నూతన హాస్టల్ భవనం నిర్మిస్తాం: మంచు లక్ష్మీ


*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని సోమవారం సినీనటి మంచు లక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని స్వయంభూమూర్తుల దర్శనము అనంతరం ఆలయ అర్చకుల వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో భాస్కర్ రావు స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు... విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.. సంస్కృతి పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు నూతన హాస్టల్ భవనం నిర్మిస్తామని సినీనటి మంచు లక్ష్మీ తెలిపినట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

*వలిగొండ ప్రభాతవార్త:*



స్థానిక రాజీవ్ గాంధీ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య ఆధ్వర్యంలో సోమవారం దివంగతనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, గంగాపురం దైవ దినం, కొత్త నరసింహ, చిలుగూరి సతి రెడ్డి, కాసుల వెంకన్న, పులిపలుపుల రాములు, పబ్బు సురేందర్, ఎమ్మె లింగస్వామి, ఈతవ రాములు, అప్పిశెట్టి నరేందర్, రాపోలు శ్రీనివాస్, ఎల్లంకి రాజు, మైసోళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హిందు దేవాలయ భూములు స్మశాన వాటికకు ఇవ్వడం సరికాదు

## - ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త

హిందు దేవాలయాల భూములను క్రైస్తవ మతస్తులకు స్మశాన వాటిక కోసం కేటాయించడం సరికాదని బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్ అన్నారు.దేవాలయ భూములు ఇతర మతస్తులకు ఇవ్వకూడదని కోరుతూ ఆర్డీవో శ్రీనివాసులకు సోమవారం వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ ఫణిగిరి గట్టు వద్ద వేణుగోపాలస్వామి సమీపంలో క్రైస్తవులకు స్మశాన వాటిక కోసం స్థలం ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. హిందువుల మనోభావాలను గౌరవించాలని క్రైస్తవులకు వేరే చోట స్థలం కేటాయించాలని ఆ స్థలంలో పేదలకు ఇండ్లుకానీ లేదా పార్క్ లేదా పాఠశాల వంటి వాటిని నిర్మించాలని కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీ సుకున్న నిర్ణయంను పునరాలోచన చేసి క్రైస్తవులకు వేరేచోట స్థలం కేటాయించి హిందువుల మనోభావాలను పట్టించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య



క్రమంలో నాయకులు కుందూరు కోటిరెడ్డి, సముద్రాల సంతోష్, కొండా హరీష్, గుండా గోపి, వరదధామయ్య, రాంబాబు, ఉమామహేశ్వరరావు, బలా ల్వన్‌సింగ్,రామారావు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పేద బాలిక జ్యోత్స్నకు రూ.5 వేల ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త



తల్లి తండ్రి మరణించి అనాధగా మారి ఇబ్బందుల్లో ఉన్న ఉదారి జ్యోత్స్నకు ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సోమవారం పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయంఅందజేశారు. పుట్టినపుడే తల్లిని కోల్పోయి ఇటీవల తండ్రి చనిపోవడంతో ప్రస్తుత ం నాయనమ్మ పర్యవేక్షణలో ఉన్న జ్యోత్స్న పట్టణంలోని బాలికల పాఠశాలలో 9 వ తరగతి చదువుతుందని సొసైటి సభ్యులు తెలిపారు. బాలిక కుటుంబాన్ని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. బాలిక చదు వుకు భవిష్యత్‌లో మరింత సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సులువ శ్రీను, చందు, కృష్ణ, లక్ష్మణ్, బాలరాజు, అంజయ్య, దస్తగిరి, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాధన్ కమీషన్ సిఫారసులను అమల్లోకి తేవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 8 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం స్వామినాధన్ కమీషన్ సిఫారసులను అమల్లోకి తెచ్చి రైతులకు మేలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీని వాస్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆయన మాట్లాడుతూ 2014, 19 ఎన్నికల్లో బిజెపి మేనిఫెస్టోలో స్వామినాధన్ కమీషన్ సిఫారసులు అమలు చేస్తామని హామీ ఇచ్చారని మూడవసారి అధికారంలోకి వచ్చినా అమలు ఊసులేదని విమర్శించారు. ఇటీవల 14 రకాల రైతు పంటలకు మాత్రమే నామమాత్రంగా ఎంఎస్‌పి పెంచారని అనా న్నరు. రైతు పెట్టుబడి ఖర్చు అనుగుణంగా మద్దతు ధర ఉండేలా చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ నాగార్జునరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల రమేష్, పోనుగుపాటి వాసుదేవరావు, సోమగాని కృష్ణ, లింగయ్య, మామిడి నర్సయ్య, బంటు శ్రీనివాస్, అనంతుల వీరబాబు, కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 8 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ క్యాక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాబాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అచ్యుతరావు కుటుంబ సభ్యులను ఓదార్చిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

మేళ్లచెరువు జూలై 8 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్ల చెరువులో స్థానిక మాజీ ఎంపిటిసి మారిశెట్టి శివరాణి భర్త అచ్యుతరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సం దర్భంగా కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్‌రెడ్డి మేళ్లచెరువుకు వచ్చి అచ్యుతరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అచ్యుతరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.ఈ కార్య క్రమంలో ముఖ్య నాయకులు కాకునూరు భాస్కర్‌రెడ్డి, కొట్టె పద్మ సైదేశ్వరరావు, చ వాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కమతం శ్రీనివాసరావు, ఇరిగెల రామకృష్ణారెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, బంధుమి త్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు దిర్శించర్లలో రైతు నేస్తం ప్రోగ్రామ్

నేరేడుచర్ల జూలై 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో రైతు వేదిక కేంద్రంలో ఈనెల 9న మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి జావేద్‌సోమవారం తెలిపారు. ఉదయం 10గం.ల నుంచి 11 గం.ల వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తక్కువ నీటి వసతితో వానాకాలంలో తక్కువ పంటకాలం గల వరిసాగులో యాజమాన్య పద్ధతులు, మెళకువలపై శాస్త్రవేత్తలు అనుభవజ్ఞులైన రైతుల ద్వారా సూచనలు ఇవ్వనున్నట్లు అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హుజూర్ నగర్ వార్త

# జర్నలిస్ట్ ఎలక సైదులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 8 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మరణించిన జర్నలిస్ట్ ఎలక సైదులు కుటుంబాన్ని సోమవారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన భార్య అరుణ, పిల్లలు అవినాష్‌గౌడ్, వికాస్‌గౌడ్‌లను ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు. ఎలక సైదులు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధిగా,కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశాడని అన్నారు. ప్రభుత్వపరంగా ఏదైనా సహాయం అందేలా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో మా జీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బెల్లంకొండ వెంకటనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కోతి సం పత్‌రెడ్డి, ఎలక వెంకటేశ్వర్లు, షేక్ సైదా, ఆవుల హరికృష్ణ, కుక డపు మహేష్‌గౌడ్, గోపిగౌడ్, వెచ్చ సందీప్‌కుమార్, హరీష్‌గౌడ్, రాజారమేష్, మేళ్లచెరువు ముక్కం టి, బెల్లంకొండ రాజా తదితర నాయకులు ఉన్నారు.

# గురుకులాల పని వేళలు మార్చాలి

## - ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలల పనివేళలు అశాస్త్రీయంగా ఉన్నాయని, వాటిని మార్చి పాత పనివేళలను ఏర్పాటు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన టైం టేబుల్ ప్రకారం విద్యార్థులకు సేద తీరే అవకాశం లేకుండా ఏకబిగిన పాఠాలు బోధించే పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల విద్యార్థులు మానసికంగా ఆరోగ్యందెబ్బతిని ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. అనేక గురుకులాల్లో సామర్థ్యానికి మించి విద్యార్థుల సంఖ్య ఉందని వారికి తగిన విధంగా స్నానశాలలు, భోజనశాల, విశ్రాంతి గదులు, తరగతి గదులు లేకుండా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయం కూడా సరిగా లేకుండా పోయిందని ప్రభుత్వం ఆలోచించి గురుకుల సమస్యలు తీర్చాలని అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఈ సందర్భంగా కోరారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

మఠంపల్లి జూలై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం మండలకేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, కొత్తపల్లి కృపానందం, తిరుమలరెడ్డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, గోపుబాల్‌రెడ్డి, తిరుమ లరెడ్డి బాల్‌రెడ్డి, ఆదూరి మదుసూదన్‌రెడ్డి, మహేష్, అశోక్, క్రాంతికుమార్, మరెడ్డి, రవి, పాపిరెడ్డి, బాల్‌రెడ్డి, ఆంతోనిరెడ్డి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు సరికాదు

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శ్యామూల్‌పై తెలంగాణ రాష్ట్ర మాజీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి చేసిన ఆరోపణలలో నిజం లేదని మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మోత్కూర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా నియోజకవర్గంలో బిక్కేర్వాగ్ నుండి అక్రమంగా ఇసుక తరలించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవిశ్వాసలకు హాజెంపోసి పార్టీ ఫిరాయింపుదారులను పార్టీలోకి తీసుకొని డబ్బులు వసూలు చేసిన నాయకులు నేడు ఎమ్మెల్యేపై ఆరోపణ చయడం తగదని అన్నారు. నాణ్యత లేని ఇఫ్కో కంపెనీ ఎరువులు ఇచ్చి రైతులను మోసం చేసింది కంచర్ల కుటుంబం కదా అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీ



నరసింహా రెడ్డి, అవిశెట్టి ఆవిలిమల్లు, మలిపేది మల్లారెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కొత్తపెల్లి వెంకటేశ్వర్లు, రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి, బయని రాజు, వెంట నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ హత్యకు కారకులను వదలొద్దు

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>

ఓ దళిత కుసుమం నేలరాలింది, కారణం ఏదైనా... కారకులు ఎవరైనా కన్నా తల్లిదండ్రులను కట్టుకున్న భార్యను వదిలి, ఇద్దరి పసిబిడ్డలను తండ్రి లేని వాళ్లను చేసి సమాజానికి ధైర్యం ఇచ్చే ఓ పోలీస్ అధికారి పరిస్థితులను ఎదిరించే పరిస్థితి లేక ఆత్మహత్య శరణం అనుకుని అన్ని వదిలి వెళ్లిపోయారు. ఇక పోరాడలేనని అలసి, సొలసి మృత్యు ఒడిలో నిద్రిస్తున్నాడు... కారణం ఏదైనా... కారకులు ఎవరైనా ఓ యువ పోలీస్ అధికారి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయారని తిరుమలగిరి మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు గంట సందీప్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ కుటుంబానికి



కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, ప్రకటించని యెడల రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల మాల మహానాడు మాజీ అధ్యక్షులు గంట యాకూబ్, మద్దెల ప్రభుదాస్, గంట సాలమన్, బైరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల ఉసురుతగులుతుంది

### -మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, అమలుగాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయటం చేతగాక బీఆర్ఎస్ ప్రభుత్వంపై నింధలు వేస్తూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల ఉసురుతగులుతుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతుబంద్ పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రైతు సాగు చేసే ప్రతి ఎకరానికి మీరు ఇస్తానన్న రూ.7500 ఇవ్వాలన్నారు. మార్పు అంటే ప్రజలు, మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఓట్లేస్తే గత ప్రభుత్వం పెట్టిన పేర్లు మారుస్తూ పదవులు కాపాడుకునే ప్రయత్నం తప్పా ప్రజలకు చేసింది ఏంలేదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర పరిస్థితి పిచ్చోని చేతిలో రాయిగా మారిందన్నారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటిన పనులు మాత్రం ఢిల్లీకోటలోనే ఉన్నాయన్నారు. నువ్వు గెలిచిన 6 నెలల కాలంలోనే యావత్ తెలంగాణ ప్రజానీకాం కేసీఆర్ వైపు చూసు_ందన్నారు.



## ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని పార్లమెంటుకు ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు రాపాక సోమేష్ సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీగా మొదటిసారిగా కలిసినందుకు శాలువాలతో సన్మానించి తుంగతుర్తి నియోజకవర్గానికి ఎంపీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని సూచించారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారు.

## బాధిత కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ ఆర్ధిక చేయూత

<u>అడ్డగూడూరు ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని చౌళ్ళరామరం గ్రామానికి చెందిన నాగేల్లి సురేష్ ఇటీవల మృతి చెందగా.. గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.15,616 ఆర్థిక సహాయం సోమవారం అందించి బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో రాయల భాస్కర్, గాలి ఏసుదాస్, సుందర్ రావు, తలపాక మహేష్, దర్శనం మహేందర్, కమ్మంపాటి విష్ణు, మందుల మల్లేష్, చిలుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>



సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకట్ గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, నాయకులు చేతరాసి వీరస్వామి, ఎండీ.సమీర్, గుండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళావేదిక మండల అధ్యక్షుడిగా కలిమెల నర్సయ్య

<u>మోత్కూరు, ప్రభాతవార్త :</u>

తెలంగాణ కళావేదిక మండల అధ్యక్షుడిగా మోత్కూర్ గ్రామానికి చెందిన కలిమెల నర్సయ్య నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఆ సంఘ తెలంగాణ రాష్ట్ర కమిటీ సోమవారం జారీ చేసింది. ఈ సందర్భంగా పలువురు కళాకారులు నర్సయ్యను అభినందించారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



అఖిల భారత కిసాన్ సభ పిలుమేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని, రెండు లక్షల రుణా మాఫీ తక్షణమే అమలు చేయాలని, రైతులకు రైతు భరోసా డబ్బులు వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని, కౌలు రైతులకు వ్యవసాయ పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ జాన్ మొహమ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కనుక అశోక్, ఎండి.ఫయాజ్, నాగుల గాని మల్లయ్య, సత్తయ్య, జంపాల మల్లయ్య, జంపాల శ్రీను, జంపాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పటేల్ రమేష్ రెడ్డిని హైదరాబాద్‌లో సోమవారం టూరిజం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.కలీం, రాపాక సోమేష్, వచన్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి తాళం

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల 24 గంటలు ప్రజలకు సేవలు అందియవలసి ఉండగా సోమవారం మధ్యాహ్నం లంచ్ తర్వాత ఆసుపత్రికి తాళం వేశారు. రోజువారీగా వచ్చే రోగులు ఆసుపత్రికి వచ్చి తాళం వేసి ఉండడంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఆసుపత్రి వద్ద ఎవరు కూడా లేకపోవడం సమాచారం తెలుసుకోవడానికి ఎవరు లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు వెనుతిరిగి వెళ్ళిపోయారు. ఈ ఆసుపత్రి 24 గంటలు వైద్య సేవలు అందించవలసి ఉండగా ఎలాంటి సమాచారం లేకుండా మధ్యాహ్నమే తాళం వేసి వెళ్లిపోవడం సూచనయం. రోగులకు సేవలు అందించవలసిన ఆసుపత్రి సిబ్బంది చెప్పాపెట్టకుండా ఆసుపత్రికి తాళం వేసి వెళ్లిపోయారు. ఇష్టం వచ్చినప్పుడు ఆసుపత్రి మూసి వేసి ఇంటికి వెళ్లకుండా, 24 గంటలు ఆసుపత్రిని తెరిచి రోగులకు సేవలందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## ఫెయిల్ అయిందని హాస్టల్‌నుండి విద్యార్థిని తొలగించిన ఇంచార్జ్ ప్రిన్సిపాల్

పెన్‌పహాడ్,8జూలై,(ప్రభాతవార్త):
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 4 సబ్జెక్టుల్లో ఫెయిల్ అయిన కారణంగా మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని హాస్టల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ హాస్టల్ నుండి తొలగించిన సంఘటన సోమవారం పెన్‌పహాడ్ మండలంలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో చోటు చేసుకుంది. బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం అనాజీపురంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.గత సంవత్సరం 2023-24 మార్చిలో జరిగిన వార్షిక పరీక్షల్లో సదరు విద్యార్థి నాలుగు సబ్జెక్టుల్లో ఫెయిల్‌కాగా, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత సాధించలేదు.దీంతో సదరు విద్యార్థిని హాస్టల్‌కు రాకుండా పెన్‌పహాడ్ కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ వారం రోజులుగా ఇబ్బందులకు గురి చేసినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం జరిగే వార్షిక పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధిస్తానని చెప్పినప్పటికీ కనికరం చూపకుండా హాస్టల్‌నుండి వెళ్లగొట్టారని, మొదటి సంవత్సరం ఒక కళాశాల ,రెండవ సంవత్సరం మరో కళాశాలలో చదవడం ఇబ్బంది అవుతుందని సదరు ఎస్ఓకు మొర పెట్టుకున్నా ఆలకించలేదన్నారు.తమది నిరుపేద కుటుంబమని,తమ పరిస్థితి వివరించినప్పటికీ వినలేదని తెలిపారు.ఈ విషయం కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడగా,రావద్దన్నాక మళ్లీ ఎందుకు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.మొదటి సంవత్సరంలో సబ్జెక్టులు ఫెయిల్ అయిందనే నెపంతో దళిత బాలికను వసతి గృహం నుంచి తొలగించిన వార్డెన్,ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థిని,తల్లిదండ్రులు కోరుతున్నారు.

## స్పందన జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులకు అనుమతి

నేరేడుచర్ల జూలై 8 (ప్రభాతవార్త)
నేరేడుచర్లలోని స్పందన జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులకు అనుమతి వచ్చినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపారు.ఈ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ రెగ్యులర్ కోర్సులతోపాటు ఒకేషనల్ కోర్సులు ఎంపిహెచ్‌డబ్ల్యు (పిమేల్), ఎం.ఎల్‌టి.(మెడికల్ ల్యాబ్‌టెక్నీషియన్) కోర్సులను ప్రారంభించనున్నట్లు కళాశాల పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి జనరల్ ఇంటర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లను సాధిస్తూ వేలాది మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన స్పందన కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులు ప్రారంభిస్తున్న స్పందన పాలకవీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజావాణి ధరఖాస్తులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## ఎంపిడివో విజయకుమారి

త్రిపురారం,8జూలై,(ప్రభాతవార్త):
ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు జిల్లా పాలనాధికారి ప్రయోగాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిడివో విజయకుమారి అన్నారు.మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పలు సమస్యలపై వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాన్ని పారదర్శకంగా ,జవాబుదారితనంతో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో 11 రెవెన్యూ,10 పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ప్రతి గురువారం గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించే



ప్రజావాణి కార్యక్రమంలో పారిశుధ్యం, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.నిర్ణీత సమయంలో ఒక సమస్యల పరిష్కారానికి ధరఖాస్తుకు సమాచారం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల,ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ,తదితరులు ఉన్నారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్సార్



హుజూర్‌నగర్‌రూరల్ జూలై 8 (ప్రభాతవార్త)
పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత వైఎస్సార్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సుతారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా మండలంలోని బూరుగడ్డలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసింది వైఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోమగాని నర్సమ్మ, రాములమ్మ, వెంకటలక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

త్రిపురారం,8జూలై,(ప్రభాతవార్త):
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రజా పాలన కొందరి అధికారుల అలసత్వంతో అటకెక్కినట్లు తెలిసింది.వివరాల్లోకెళితే...మండలంలోని దొంకతండా గ్రామపంచాయతీలో ఇటీవల నిర్వహించిన ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీల అమలులో అర్హులైన లబ్దిదారులనుండి మండల స్థాయి అధికారుల బృందం గ్రామాలలో ధరఖాస్తులను స్వీకరించాయి.ఇందులో భాగంగా దొంకతండా గ్రామపంచాయతీలో వివిధ పథకాలకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులు మహాలక్ష్మి,గృహజ్యోతి తదితర పథకాలను అందించేందుకు ఆ ధరఖాస్తులను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది. కాగా ధరఖాస్తులను మండల స్థాయిలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి వాటిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్లక్ష్యంగా ఒక మూలన పడేశారు. పథకాలు తమకు అందకపోవడంతో అనుమానం వచ్చిన లబ్దిదారులు విషయం తెలుసుకుని



సంబంధిత పంచాయతీ కార్యదర్శిపై సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో విధులపట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వ పథకాలు అందకుండా నష్టం కలిగేలా చేసిన పంచాయతీ కార్యదర్శి జిల్లా ఉపేందర్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఇంచార్జ్ ఎంపిడివో విజయకుమారికి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ధనావత్ కిషన్ నాయక్, రఘు నాయక్ ,తులసిరాం,సేవ, వినోద్,వెంకటేష్,పాపా ,తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిపై అధికారులకు వీడియో కాన్ఫరెన్స్

పెన్‌పహాడ్,8జూలై,(ప్రభాతవార్త):
సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా మండలంలోని ప్రజలు అందించే ఫిర్యాదులపై మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు ప్రజావాణిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వీసిలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ప్రజావాణిలో మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి మైసయ్య అనే వ్యక్తి భూసమస్యపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, సమస్య పరిష్కరించి నివేదిక పంపాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఈ వీసీ ద్వారా మండల తహసీల్దార్ మహేందర్‌రెడ్డికి సూచించినట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ వీసీలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఎంఈవో నకిరేకంటి రవి,ఏవో కృష్ణసందీప్,ఏపివో రవి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి,శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

### -ప్రసాద దాత ఎక్కలదేవి లక్ష్మయ్య కళమ్మ దంపతులు

రాజాపేట (ప్రభాతవార్త):
గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంతో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్, కాసోజు బ్రహ్మచారి, నంగునూరు సోమయ్య, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, తదితరులు



పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన స్టీల్ షాప్ యజమాని ఎక్కల దేవి లక్ష్మయ్య కళమ్మలు ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

మోతె,8జూలై,(ప్రభాతవార్త):



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మండల పరిధిలోని సిరికొండ ఉన్నత పాఠశాలలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు.బదిలీపై వెళ్లిన వారిలో ఎం కిరణ్‌కుమార్,సిహెచ్ ఉషారాణి, పి.నరసయ్య, పి.పద్మ,ఏ.వెంకటేశ్వర్లు ఉన్నారు.వీరిని ఉపాధ్యాయులు,విద్యార్థులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గోపాల్‌రావు,ఎం.శ్రీను,బి.శ్రీనివాస్‌చారి, డి.కోటేశ్వర్‌రావు,ఎండి సాజిద్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

**కేతేపల్లి, జూలై 08, ప్రభాతవార్త:**

తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి మండలం కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద నూతనంగా నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్‌కు భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు మధ్యలో ఉన్న కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద అటోమెటిక్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారి అందిస్తున్న సుమారు 5కోట్ల నిధులతో ఈ ట్రామా కేర్ సెంటర్‌ను నిర్మించకుంటున్నామని ఆయన తెలిపారు. 2009లో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేయటం జరిగిందని ఈ సంవత్సరంలో 65వ జాతీయ రహదారిని ఎక్స్‌ప్రెస్ హైవేగా నిర్మాణం చేపడుతున్నామని ఆయన అన్నారు. అంతేకాకుండా బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి 60వేల ఎకరాలకు నీరు అందిస్తామని, 30 నుంచి 40వేల కోట్ల నిధులతో మూసినది రివర్ ఫ్రంట్ పనులు చేసి మూసినదిని కాలుష్య రహితంగా మార్చి మూసీ ప్రాజెక్టుకు శుభ్రమైన నీరు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు ఋణమాఫీ చేస్తామని, ఆరు పథకాలు అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి వుందని ఆయన అన్నారు. ప్రజలు సెల్ మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం మాను కోవాలని అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ట్రస్టు ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందించేందుకు హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. రోడ్డు భవనాలు కార్యదర్శి దాసరి హరిచందన మాట్లాడుతూ



జాతీయ రహదారిపై ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ ఆవరణలో వైద్యం అందించడం కోసం ఈ ట్రామ సెంటర్‌ను నిర్మించడం జరుగుతుందని తద్వారా బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ టామా సెంటర్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు పంపించడం వలన ప్రమాద బాధితులు రక్షింపబడుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారిపై జరిగే రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స అందించే విధంగా ఈ ట్రామా కేర్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషదాయకం అన్నారు. భువనగిరి లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ యంపిగా గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా ఇటువంటి మంచి కార్యక్రమంలో పాలుపంచు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏడిపి సంస్థ ప్రతినిధి విజయ మాట్లాడుతూ తమ సంస్థ ఏర్పాటు 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ ట్రామాసెంటర్‌ను నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడే కార్యక్రమంలో తమ సంస్థ భాగం అయినందుకు ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి తొలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ ట్రామా సెంటర్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని వెనుకబడ్డ ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే 17 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ యస్.పి. శరత్‌చంద్ర పవార్, సూర్యాపేట యస్‌పి సన్‌ప్రీత్‌సింగ్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, ట్రామాసెంటర్ నిర్మాణానికి సహకరించిన యస్.పి.రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఎస్‌ఈ శివధర్మ తేజ, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఏడిపి సంస్థ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఉన్నతాధి కారులకు, దాతలకు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిరుమల శాలువాలతో సత్కరించారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి ప్రభాతవార్త:**

ప్రైవేటు పాఠశాలలో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కలపాలన నిమిత్తం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన భువనగిరి పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగీ, సినీ నటి, టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఫౌండర్ మంచు లక్ష్మిలతో కలిసి స్మార్ట్ క్లాస్ రూమును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలో ఈ ఒక్క రోజే టీచ్ ఫర్ ఛేంజ్ క్లౌడ్ 4సి స్వచ్ఛంద సంస్థలు కలిసి 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు ప్రారంభించు కోవడం అభినందనీయమని, సమాజానికి వారు చేస్తున్న కృషి, ఇంటర్నేషనల్ స్కూల్స్ లో ఉండే డిజిటికల్ ఎడ్యుకే విధాన్యం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పరచాలనే వారి సంకల్పం, ఆశయం గొప్పదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎదగాలని, సమాజంలో మంచి స్థానం సంపాదించాలని అభిలషించారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి జిల్లాలో




గత రెండు సంవత్సరాలుగా దాదాపు 90 పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూముల ఏర్పాటుతో పిల్లల భవిష్యత్ కోసం డిటిజల్ విద్య అందిస్తున్నారని, చదువును వీడియో రూపంలో అందించి సులువుగా బోధన చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సాంకేతికకత నాలెడ్జ్ ముఖ్యమని, ఇలాంటి స్మార్ట్ క్లాస్ రూములు అందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌళిక సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్ ఉచితంగా అందుబాటులోనికి తేవడం జరిగిందని తెలిపారు. సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ ఫౌండర్ మంచు లక్ష్మి మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో 33 స్మార్ట్ క్లాస్ రూములు ప్రారంభించు కుంటున్నామని, బేస్ లైన్, ఎండ్ లైన్, మిడ్ లైన్ పద్ధతిలో డిటిజల్ బోధన జరుగుతుందని, స్మార్ట్ క్లాస్ రూములో స్మార్ట్ టివి, పెయింటింగ్ వర్క్స్, లోలైన్ టేబుల్స్, ఆడియో విజవల్ కరికులమ్ అందిస్తామని, ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు తేడా ఉండవద్దనేది మా లక్ష్యమని, విద్యకు అధిగ ప్రాముఖ్యత ఇవ్వాలని, పిల్లలు బాగా చదివి పైకి రావాలని కోరారు. అలాగే యాదగిరిగుట్టలో సంస్కృత వేద పాఠశాల భవన నిర్మాణానికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. క్లౌడ్ 4సీ స్వచ్ఛంద సంస్థ సీఈఓ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో మరో వంద ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భువవనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారి నాగవర్ధన రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భారతమ్మ, టీచ్ ఫర్ ఛేంజ్ టీమ్ ఐశ్వర్య, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



# కొత్త న్యాయ చట్టాలు పటిష్టంగా అమలు

**-చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం**
**-జూలై 1వ తేదీ నుండి అమలు**
**-వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు**
**-ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**ప్రభాతవార్త,సూర్యాపేట:** సరికొత్త చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రజా అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులోకి తెచ్చిన సరికొత్త న్యాయ చట్టాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు. ఇప్పటివరకు అమలులో ఉన్న చట్టాల స్థానంలో అమలులోకి వచ్చిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ న్యాయ సంహిత కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించేలా, నాణ్యమైన దర్యాప్తు చేసేలా జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది అందరికీ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కొత్త చట్టం పరిధిలో వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. చట్టాలను అతిక్రమించకుండా పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని, చట్టాలను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సీఐలు చరమంద రాజు, రఘువీర్ రెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

# వార్త కథనానికి అపూర్వ స్పందన

**...కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు మోక్షం**
**..తాళం పగలగొట్టి కబ్జా తొలగించిన అధికారులు**
**..హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ పంచాయతీ ప్రజలు**



**మునుగోడు,8జూలై,ప్రభాతవార్త:**

"అంతా నా ఇష్టమే, ప్రశ్నిస్తే దాడులే" అనే ప్రత్యేక కథనం వార్త పత్రిక సోమవారం ప్రచురితం చేసింది. ఈ కథనంపై అపూర్వ స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి కె.పూజ, డిప్యూటి తహసీల్దార్ నరేష్ ,మిషన్ భగీరథ ఏఈ మణిదీప్ ,ఆర్ అండ్‌బి ఏఈ శిరీష్ తమ సిబ్బందితో సంఘటన స్థలమైన చీకటి మామిడి గ్రామ పరిధిలోని కబ్జాకు గురైన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా కబ్జాకు గురైన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు స్థలాన్ని పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా కబ్జా గలిగిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు చుట్టు నిర్మించిన ఫెన్సింగ్ గేటు తాళాన్ని డోజర్ సహాయంతో పగులగొట్టి కబ్జా తొలగించారు. ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి, మిషన్ భగీరథ సిబ్బంది ఎందుకు మా దృష్టికి తీసుకురాలేదని వారిపై ఎంపిడివో ఆవేధన చెందారు. ఇలాంటి ఘటనలు మళ్లి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని కబ్జాదారుని హెచ్చరించారు. కబ్జాను తొలగించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ద్వారా గ్రామంలో ప్రజలకు మంచినీరు అందించినందుకు అధికారులకు, కబ్జాకు గురైన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు మోక్షం కలిగించిన వార్త పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మిషన్ భగీరథ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.